# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 209 బుధవారం 8 - 04 - 2026 పేజిలు : 8 వెల. 2/-

Printed by Guntur, Prakasam, Krishna , Circulated From Guntur, Prakasam, Krishna , Kakinada, Anantapur, NTR, Ongole, Visakapatnam, Eluru, Telangana



**రిపోర్టర్లు కావలెను**

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.



సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

**98497 07349**



**ముఖ్య ప్రకటనలు**

మీ ఇంట వివాహాది శుభకార్యములు
మీ పెళ్లిరోజు, పుట్టినరోజు మరియు
మీ వ్యాపార ఇతర కార్యముల కొరకు మా పత్రికలో
అతి తక్కువ ధరలకు ప్రకటనలు వేయబడును.


ఇతర వివరముల కొరకు
క్రైం కౌంటర్ దినపత్రిక ఉమ్మడి రాష్ట్రం కార్యాలయం
సత్తెనపల్లి, ఆంధ్రప్రదేశ్

Ph.No: **98497 07349**




# మోదీ నాయకత్వంలో

## అణురంగంలో దూసుకుపోతున్న భారత్...



**అమరావతి, ఏప్రిల్ 07 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** దేశ అణుశక్తి ప్రయాణంలో కీలక ముందడుగు పడటం గర్వకారణమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయడు తెలిపారు. స్వదేశీ ప్రోటోటైప్ ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్ క్రిటికాలిటీని సాధించిందన్నారు. దేశ అణు కార్యక్రమంలో రెండో దశకు ముఖ్యమైన మైలురాయి సాధించామని తెలిపారు. మోదీ నాయకత్వంలో అణుశక్తి రంగంలో భారత్ దూసుకుపోతుందని పేర్కొన్నారు. శాస్త్రవేత్తలు, ఇంజినీర్లకు సీఎం చంద్రబాబు హృదయపూర్వక అభినందనలు చెప్పారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు స్పందించారు. తమిళనాడులోని కల్పక్కంలో ఏర్పాటు చేసిన ప్రోటోటైప్ ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్ సోమవారం క్రిటికాలిటీని విజయవంతంగా సాధించింది. దీంతో దేశ అణు కార్యక్రమంలో రెండో దశలో ఇది అత్యంత కీలకమైన ముందడుగుగా భావిస్తున్నారు. దీనిపై ఇప్పటికే ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఇది భారత శాస్త్రీయ సామర్థ్యానికి నిదర్శనమని పేర్కొంటూ శాస్త్రవేత్తలు, ఇంజనీర్లకు ప్రధాని అభినందనలు తెలిపారు.




## నేటి రాత్రి ఒక నాగరికత అంతమైపోతుంది: ట్రంప్

**ఇంటర్నెట్ డెస్క్:** మరికొన్ని గంటల్లో ఇరాన్‌కు విధించిన డెడ్‌లైన్ ముగియనున్న నేపథ్యంలో యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మునుపెన్నడూ చూడని స్థాయిలో వార్నింగ్ ఇచ్చారు. ఈ రాత్రి ఒక నాగరితక అంతమైపోవచ్చుంటూ తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో సంచలన కామెంట్ చేశారు. 'నేటి రాత్రి ఒక నాగరికత మొత్తం అంతమైపోతుంది. ఇక మరెన్నడూ అది కనిపించదు. ఇలా జరగాలని నేను కోరుకోవట్లేదు. కానీ ఇది జరగక తప్పేలా లేదు' అంటూ పోస్టు పెట్టారు. తదుపరి జరిగేదేంటో చెప్పలేమని కూడా తన పోస్టులో నర్మగర్భంగా రాసుకొచ్చారు. ఇరాన్‌లో ఇప్పటికే పాలన మారింది కాబట్టి పాలకుల నుంచి మంచి నిర్ణయాలు రావొచ్చని కూడా పేర్కొన్నారు. 'అసలు ఏం జరగనుందో ఈ రాత్రి తేలిపోతుంది. సంక్లిష్టమైన, సుదీర్ఘమైన ప్రపంచ చరిత్రలో ఇవి అత్యంత ముఖ్యమైన క్షణాలు. 47 ఏళ్ల వేధింపులు, అవినీతి, మరణాలు నేటితో ముగుస్తాయి. ఇరాన్ ప్రజలకు ఆ దేవుడు అండగా ఉండాలి' అని ట్రంప్ తన పోస్టులో రాసుకొచ్చారు. దీంతో, ట్రంప్ ఏ నిర్ణయం తీసుకోబోతున్నారో తెలియక సర్వత్రా కలకలం రేగుతోంది.

## చురుగ్గా జమిలి, పౌరస్మృతి

**అమలు దిశగా ముందడుగు వేస్తాం**
**బీజేపీ 47వ వార్షికోత్సవంలో ప్రధాని మోదీ వ్యాఖ్యలు**
**వాటిపై జోరుగా చర్చలు జరుగుతున్నాయని వెల్లడి**



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 07 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** బీజేపీ కీలక ఎజెండాలైన ఉమ్మడి పౌర స్మృతి, ఒకే దేశం-ఒకే ఎన్నికలను అమలు చేసే దిశగా చురుగ్గా అడుగులు పడుతున్నాయని ప్రధాని మంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. ఈ అంశాలపై జోరుగా చర్చలు జరుగుతున్నాయని, వాటిలో సానుకూల పురోగతి కూడా కనిపిస్తోందని చెప్పారు. బీజేపీ 47వ వార్షికోత్సవం సందర్భంగా పార్టీ కార్యకర్తలతో ఆయన సోమవారం వర్చువల్‌గా మాట్లాడారు. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లను 1994లోనే బీజేపీ లేవనెత్తిందని ప్రధాని గుర్తుచేశారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వం వారికి 33 శాతం రిజర్వేషన్లు కల్పించ డానికి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. 2029లో జరిగే లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో ఈ రిజర్వేషన్లు అమలయ్యేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు. కాంగ్రెస్ హయాంలో ఎమర్జెన్సీ, ప్రతిపక్షాలపై దాడులు.. వంటి ఎన్నో అణచివేతలను బీజేపీ కార్యకర్తలు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా... దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి బీజేపీ కట్టుబడి ఉందని వివరించారు. "బ్రిటీష్ కాలంనాటి వందలాది నల్ల చట్టాలను రద్దు చేశాం. కొత్త పార్లమెంటు భవనాన్ని నిర్మించుకొన్నాం.. జనరల్ కేటగిరీలో 10 శాతం రిజర్వేషన్లు, ట్రిపుల్ తలాక్ రద్దు, పౌరసత్వ సవరణ చట్టం, అయోధ్యలో రామ మందిర నిర్మాణం చేపట్టాం." అని తెలిపారు. ఇటువంటివి ఎన్నో బీజేపీ వల్లనే జరిగాయని పేర్కొన్నారు. ఆర్టికల్ 370 రద్దు అసాధ్యమని చాలామంది వాదించారని... కాని రద్దు

2వ లో




## ఇరాన్ అప్రమత్తం..

### విద్యుత్ ప్లాంట్ల చుట్టూ యువత మానవ హారాలు!

ఇంటర్నెట్ డెస్క్: హోర్ముజ్ జలసంధిని తిరిగి తెరిచేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్దేశించిన గడువు సమీపిస్తున్న తరుణంలో ఇరాన్ అప్రమత్తమైనట్టు తెలుస్తోంది. ఆ దేశంలోని విద్యుత్ ప్లాంట్లు, బ్రిడ్జ్‌లపై భీకరదాడులు చేస్తామని ట్రంప్ ఇప్పటికే హెచ్చరికలు చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కీలక విద్యుత్ కేంద్రాల చుట్టూ క్రీడాకారులు, కళాకారులు, విద్యార్థులు సహా యువత అంతా మానవహారాలు ఏర్పాటుచేయాలని ఇరాన్ పిలుపునిచ్చినట్టు సమాచారం. దీంతో యువత పెద్దఎత్తున స్పందిస్తూ ఐక్యతను చాటుకుంటోంది. అయితే.. ఈ ఆలోచన యువత నుంచే వచ్చిందని ఇరాన్ యువజన వ్యవహారాల ఉప మంత్రి అలిరెజా రహీమీ వెల్లడించారు. 'యువతే స్వయంగా

2వ లో

## వైసీపీపై రామ్మోహన్ ధ్వజం

**ఢిల్లీ, ఏప్రిల్ 07 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రశ్నిస్తే దాడులా?, విశ్లేషిస్తే దౌర్జన్యాలా? అని ఫైర్ అయ్యారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఏబీఎన్ - ఆంధ్రజ్యోతి కార్యాలయంపై వైసీపీ రౌడీ మూకల దాడి అత్యంత దారుణమని అన్నారు. మీడియా స్వేచ్ఛను అణచివేయాలని చూడటం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని చెప్పారు. నిజాలు మాట్లాడితే భౌతిక దాడులకు దిగడం జగన్ అండ్ కో బలహీనతకు సంకేతమని ఎద్దేవా చేశారు. ఈ అరాచక సంస్కృతిని ప్రతి ఒక్కరూ ఖండించాలని రామ్మోహన్ నాయుడు అన్నారు. ఫోర్త్ ఎస్టేట్ అని పిలిచే మీడియాపై ఇలాంటి దాడులు భవిష్యత్తులో రాజకీయ పార్టీల జవాబుదారీతనాన్ని ప్రశ్నార్థకం చేస్తాయన్నారు. విశ్లేషణ నచ్చకపోతే ప్రజాస్వామ్యబద్ధంగా సమాధానం చెప్పాలి లేదా చట్టపరంగా ముందుకెళ్లాలని.. కానీ, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలే స్వయంగా రోడ్లపైకి వచ్చి దాడులను ప్రోత్సహించడం వారి రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమని ఆగ్రహించారు. వైసీపీ వైఫల్యాలు మభ్యపెట్టడం, గత పాలనలో జరిగిన తప్పిదాలను, ప్రస్తుత ప్రభుత్వ అభివృద్ధి వేగాన్ని తట్టుకోలేక, ప్రజల దృష్టిని మళ్లించేందుకే వైసీపీ ఇటువంటి దాడులకు దిగుతోందని రామ్మోహన్ నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.



## ఆంధ్రప్రదేశ్.. ఇకపై రాజధాని లేని రాష్ట్రం కాదు: పవన్ కళ్యాణ్



**అమరావతి, ఏప్రిల్ 07 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** 'ఆంధ్రప్రదేశ్... ఇకపై రాజధాని లేని రాష్ట్రం కాదు... ఇకపై అనిశ్చితిలో కూరుకుపోయిన భవిష్యత్తు కాదు' అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి అధికారికంగా గుర్తింపు పొందిన రోజుగా ఏప్రిల్ 6వ తేదీ చరిత్రలో సువర్ణాక్షరాల

2వ లో

## అలాంటి వైసీపీ రాజకీయాలకు కాలం చెల్లింది: మంత్రి అచ్చెన్నాయుడు

**అమరావతి, ఏప్రిల్ 07 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఏబీఎన్- ఆంధ్రజ్యోతి కార్యాలయంపైవైసీపీ దాడికి ప్రయత్నించడాన్ని మంత్రి అచ్చెన్నాయుడు ఖండించారు. మీడియా స్వేచ్ఛపై దాడి చేయడం వైసీపీ సంస్కృతికి నిదర్శనమన్నారు. అమరావతిపై జగన్ వైఖరిని ప్రశ్నించినందుకే మీడియాపై



2వ లో

# చురుగ్గా జమిలి, పౌరస్మృతి

చేసి చూపించామని అన్నారు. గత ప్రభుత్వాల్లా కాకుండా.. దేశమే ప్రధానంగా బీజేపీ పాలన సాగిస్తోందని ప్రధాని చెప్పారు. బీజేపీ రాకతో దేశ రాజకీయాల్లో మార్పు వచ్చిందని... అధికారమే లక్ష్యంగా ఒకవైపు రాజకీయాలు సాగుతుండగా... సేవే లక్ష్యంగా మరోవైపు తమ రాజకీయాలు సాగుతున్నాయని పేర్కొన్నారు. ఒక కుటుంబం కోసమే కాంగ్రెస్ పనిచేస్తోందని ఆయన విమర్శించారు. అందుకు భిన్నంగా బీజేపీలో అందరికీ సమాన గౌరవం, ప్రాధాన్యం లభిస్తుందని పేర్కొన్నారు. పార్టీని కార్యకర్తలు తల్లిగా భావిస్తారని తెలిపారు. అందువల్లే పార్టీ వార్షికోత్సవం వారికి ఒక భావోద్వేగ అంశమన్నారు.

## ఇరాన్ అప్రమత్తం.. విద్యుత్ ప్లాంట్ల చుట్టూ యువత మానవ హారాలు!

ఈ రకమైన సూచన చేశారు. కొందరు విశ్వవిద్యాలయాల విద్యార్థులు, యువ కళాకారులు, యువజన సంస్థలు దేశంలోని విద్యుత్ కేంద్రాల చుట్టూ మానవ వలయంలా ఏర్పాటు చేద్దామని ప్రతిపాదించారు' అని రహీమీ చెప్పారు. ఈ నిర్ణయం.. దేశ మౌలిక వసతులను రక్షించడం సహా యువత నిబద్ధతకు, వారి భవిష్యత్తు నిర్మాణానికి సంకేతంగా నిలుస్తుందని ఆశిస్తున్నామని ఆయన అన్నారు. కాగా.. హోర్ముజ్ జలసంధిని తెరిచేందుకు మంగళవారం రాత్రి(స్థానిక కాలమానం ప్రకారం బుధవారం ఉదయం 3:30 గంటలకు) వరకు గడువు విధించారు ట్రంప్. ఈ ఒప్పందానికి ఇరాన్ అంగీకరించకపోతే కఠినమైన సైనిక చర్యలు తీసుకుంటామని.. మౌలిక వసతులపై దాడులు కొనసాగిస్తామని హెచ్చరించారు. దీంతో డెడ్‌లైన్ ముగిసిన అనంతరం.. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దేశాలు దాడులను తీవ్రతరం చేసే అవకాశముంది.

## ఆంధ్రప్రదేశ్.. ఇకపై రాజధాని లేని రాష్ట్రం కాదు: పవన్ కళ్యాణ్

తో లిఖించబడుతుందన్నారు. పార్లమెంటులో బిల్లు ఆమోదం పొంది, భారత ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసి, గౌరవ భారత రాష్ట్రపతి ఆమోదం తెలిపిన తరుణంలో... ఆంధ్రప్రదేశ్ ప్రజల చిరకాల ఆకాంక్ష ఎట్టకేలకు నెరవేరిందని తన ఎక్స్ సందేశంలో పవన్ పేర్కొన్నారు. ఈ చారిత్రక ఘట్టం సాకారం కావడానికి కృషి చేసిన గౌరవ భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పవన్ కళ్యాణ్ తెలిపారు. ఈ క్షణం.. త్యాగాలు చేసిన రైతులు, తమ సంకల్పం పట్ల ఏమాత్రం వెనుకంజ వేయకుండా నిలబడిన ప్రజలకు అంకితమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

## అలాంటి వైసీపీ రాజకీయాలకు కాలం చెల్లింది: మంత్రి అచ్చెన్నాయుడు

దాడులు చేస్తున్నారని ఆరోపించారు. ప్రశ్నించిన మీడియాపై వైసీపీ దాడులు చేయడం దుర్మార్గమని మండిపడ్డారు. వైసీపీ పాలనలో మీడియా సంస్థలపై అనేక వేధింపులు జరిగాయని చెప్పుకొచ్చారు. ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు రౌడీ మూకలతో మీడియా కార్యాలయాలపైకి వెళ్లడం దారుణమని మంత్రి అన్నారు. వైసీపీ రౌడీ రాజకీయాలకు ప్రజలు ఇప్పటికే గుణపాఠం చెప్పారని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. బెదిరింపులు, దాడులతో మీడియాను భయపెట్టే రోజులు పోయాయన్నారు. దాడులు, ఒత్తిళ్లకు భయపడకుండా ఏబీఎన్ ఆంధ్రజ్యోతి సంస్థల ఎండీ వేమూరి రాధాకృష్ణ.. మీడియాను నడిపిస్తున్నారని తెలిపారు. ఆంధ్రజ్యోతి సంపాదకీయానికి సమాధానం చెప్పలేక వైసీపీ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందన్నారు. మహిళల పట్ల వైసీపీ నాయకుల వైఖరిని ప్రజలు మర్చిపోరని తెలిపారు. మీడియాను అణగదొక్కే వైసీపీ రాజకీయాలకు కాలం చెల్లిందని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.







**సత్తెనపల్లి నియోజకవర్గం** సత్తెనపల్లి పట్టణం ఆదరణ అనాధ వృద్ధుల ఆశ్రమం నందు బలిజెపల్లి సురేష్ గారి కుమార్తె సంవత్సరిక కార్యక్రమం నందు పాల్గొని అన్నదానా కార్యక్రమం లో పాల్గొన్న శాసన సభ్యులు శ్రీ కన్నా లక్ష్మి నారాయణ గారు ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ వార్డు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# వైద్య రంగంలో తాజా మార్పులపై పీఎంపీలకు ప్రథమ చికిత్స శిక్షణ







**చీరాల, ఏప్రిల్ 7 (క్రైమ్ కౌంటర్):** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సబ్ డిస్ట్రిక్ట్ బ్రాంచ్ ఆధ్వర్యంలో మంగళవారం చీరాల లయన్స్ క్లబ్ కల్యాణ మండపంలో పి.ఎం.పి లకు ప్రథమ చికిత్స శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా చీరాల, రేపల్లె డివిజన్‌లకు చెందిన ప్రైమరీ మెడికల్ ప్రాక్టీషనర్స్‌కు వైద్య రంగంలో తాజా మార్పులపై అవగాహన కల్పిస్తూ ఈ శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ చీరాల సబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ బూదరాజు శశి కిరణ్ మాట్లాడుతూ పేద ప్రజలకు సమయానికి సరైన వైద్య సేవలు అందించడంలో పి.ఎం.పిల పాత్ర ముఖ్యమని తెలిపారు. రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ నారాయణ భట్టు మాట్లాడుతూ ఈ శిక్షణ ద్వారా పొందిన సర్టిఫికెట్లతో పి.ఎం.పిలు తమ సేవలను మరింత విస్తరించాలని సూచించారు. శిక్షణ పూర్తి చేసిన 105 మంది పి.ఎం.పిలకు డాక్టర్ ఐ. బాబురావు, బూదరాజు శశి కిరణ్ సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో జానీ రసూల్, శ్రీమన్నారాయణ, తెలప్రోలు సాంబశివరావు, ఆర్. రాఘవరావు తదితరులు పాల్గొన్నారు

# చంద్రబాబు మహాసభ ఏర్పాట్లను పరిశీలించిన నక్కా





**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు వేమూరు నియోజకవర్గం :** వేమూరు నియోజకవర్గ పరిధిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా నిర్వహించనున్న పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం మరియు రైతుల మహాసభ ఏర్పాట్లను మంగళవారం వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు సంబంధిత అధికారులతో కలిసి ప్రత్యక్షంగా పరిశీలించారు. భట్టిప్రోలు సురేపల్లి గ్రామం (వేమవరం) మధ్య ప్రజావేదిక ప్రాంగణంలో, 216 జాతీయ రహదారి దక్షిణ వైపున ఉన్న విస్తారమైన ప్రాంగణంలో జరగనున్న ఈ భారీ సభకు సంబంధించిన లివేదిక నిర్మాణం, ప్రజల కూర్చునే ఏర్పాట్లు, పార్కింగ్, భద్రత, తాగునీటి సదుపాయం, రైతులకు పాస్ పుస్తకాల పంపిణీ కౌంటర్లు, మీడియా గ్యాలరీ, పార్టీ క్యాడర్ సమన్వయంవంటి అంశాలపై ఎమ్మెల్యే అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు మాట్లాడుతూ, రైతుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తూ చేపట్టిన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం రైతులకు ఎంతో ప్రయోజనకరంగా మారుతుందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరగడం వేమూరు నియోజకవర్గ రైతులకు ప్రత్యేక గౌరవం అని తెలిపారు. అలాగే కూటమి నాయకులు, రైతు సోదరులు, తెలుగుదేశం పార్టీ శ్రేణులు, అభిమానులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సభకు రానున్న ప్రజలకు రాకపోకల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అమర్తలూరు, చెరుకుపల్లి, ఐలవరం, చుండూరు, వేమూరు, కొల్లూరు ప్రాంతాల నుండి ప్రత్యేక మార్గాలు మరియు పార్కింగ్ ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు అధికారులు ఎమ్మెల్యే కి వివరించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో రెవెన్యూ, పోలీస్, రోడ్లు భవనాలు, వ్యవసాయ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు మరియు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# అజయ్ కుటుంబాన్ని పరామర్శించిన సుధీర్ భార్గవ్ రెడ్డి






**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు సత్తెనపల్లి నియోజకవర్గం :** యద్దనపూడి అజయ్ కుటుంబాన్ని పరామర్శించిన సమన్వయకర్త డాక్టర్ గజ్జలముప్పాళ్ళ మండలం మాదల గ్రామంలో వైఎస్ఆర్సిపి నాయకులు యద్దనపూడి అజయ్ ఇటీవల పరమపదించారు. వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించిన సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మారూరి పద్మావతి జగన్మోహన రామలింగారెడ్డి , దమ్మలపాటి బుజ్జి ,కణాల పుల్లారెడ్డి , యలవర్తిపటి సైదా ,బెల్లంకొండ మహబూ సుభాని , గంటా శ్రీనివాసరావు , ఇందురి వెంకట రెడ్డి , షేక్ నజీర్ , బోడేటి రాజు,కవేటి రంగారావు , నల్లభోతు వెంకటేశ్వర్లు , పూసపాటి సాయిరాం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి పరేడ్ గ్రౌండ్ చంద్రబాబుతో కలిసి పాల్గొన్న తెనాలి





**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు తాడికొండ నియోజకవర్గం :** అమరావతి పరేడ్ గ్రౌండ్లో లో ఆధునిక అగ్నిమాపక వాహనాలు, పరికరాలు ప్రారంభ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు, హోం మంత్రి వంగలపూడి అనిత తో కలిసి పాల్గొన్న తాడికొండ శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్

క్రైమ్ కౌంటర్ గుంటూరు

# దివ్యాంగుల బ్యాక్ లాక్ పోస్టుల నోటిఫికేషన్లలో లోపాలు-షేక్ కాలేషా



విజయవాడ ఏప్రిల్ 7 (క్రైమ్ కౌంటర్): రాష్ట్రవ్యాప్తంగా విడుదలైన దివ్యాంగుల బ్యాక్‌లాగ్ పోస్టుల నోటిఫికేషన్లలో చోటుచేసుకున్న లోపాలపై నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్ కాలేషా, దివ్యాంగుల సంక్షేమశాఖ డైరెక్టర్ బి. రవి ప్రకాష్ రెడ్డి ని కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వివిధ జిల్లాల్లో నోటిఫికేషన్ ప్రక్రియలో నిబంధనలకు విరుద్ధంగా చర్యలు తీసుకోవడం వల్ల దివ్యాంగులు అయోమయం, ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. వైఎస్సార్ కడప జిల్లాలో దరఖాస్తులను స్వయంగా కార్యాలయంలో సమర్పించాలని, తపాలా లేదా ఇతర మార్గాల్లో పంపిన దరఖాస్తులను పరిగణలోకి తీసుకోకపోవడం దివ్యాంగుల హక్కుల చట్టం-2016కు విరుద్ధమని పేర్కొన్నారు. అలాగే శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో నోటిఫికేషన్‌లో దరఖాస్తు తేదీని తప్పుగా పేర్కొనడం, కర్నూలు జిల్లాలో అర్హతల విషయంలో అస్పష్టత ఉండటం వల్ల గందరగోళ పరిస్థితి నెలకొన్నట్లు వివరించారు. గుంటూరు జిల్లాలోనూ నోటిఫికేషన్‌పై పలు అభ్యంతరాలు ఉన్నాయని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకే విధానం లేకపోవడం, ఉన్నతాధికారుల నుంచి స్పష్టమైన మార్గదర్శకాలు లేకపోవడం వల్ల ఈ సమస్యలు తలెత్తుతున్నాయని, వెంటనే చర్యలు తీసుకోవాలని డైరెక్టర్‌ను కోరారు. దీనిపై స్పందించిన డైరెక్టర్ బి. రవి ప్రకాష్ రెడ్డి, సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేసి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# ఎన్టీఆర్ ఫిష్ మార్కెట్ పాట నిర్వహణ విషయంలో గందరగోళ పరిస్థితులు-గ్రామస్థుల ఆగ్రహం





వేటపాలెం ఏప్రిల్ 7 (క్రైమ్ కౌంటర్): వేటపాలెం మండలం రామన్నపేట పంచాయతీలో ఎన్టీఆర్ ఫిష్ మార్కెట్ పాట నిర్వహణ విషయంలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. గత మార్చి 31న పాత పాట ముగియడంతో కొత్తగా పాట నిర్వహించాల్సి ఉండగా, గత వారం రోజులుగా అధికారులు "ఈరోజు, రేపు" అంటూ వాయిదా వేస్తూ వస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు.

మంగళవారం ఉదయం 11 గంటలకు పాట నిర్వహించాల్సి ఉండగా, అది జరగదని పంచాయతీ కార్యాలయంలో నోటీసు బోర్డు అంటించడం గ్రామస్తులను ఆగ్రహానికి గురి చేసింది. ఏప్రిల్ 6 వ తేదీ సాయంత్రం 5 గంటలకు పాట నిర్వహిస్తామని స్థానిక పంచాయతీ సెక్రటరీ సంపత్ కుమార్ చెప్పినా, ఎవరితోనూ డీడీ అమౌంట్ తీసుకోకపోవడం అనుమానాలకు తావిచ్చింది. సంబంధిత అధికారులు సరైన సమాధానం ఇవ్వకపోవడంతో గ్రామస్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కనీసం 48 గంటల ముందుగా మైక్ ద్వారా సమాచారం ఇచ్చి ఎన్టీఆర్ ఫిష్ మార్కెట్ పాటను పారదర్శకంగా నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. లేకపోతే జిల్లా కలెక్టర్‌ను సంప్రదించాల్సి వస్తుందని హెచ్చరించారు.

ఈ విషయమై బండారు శివప్రసాద్, పెద్దిరెడ్డి వెంకటస్వామి, గంగాధర్, శ్రీకాంత్, శ్రీనివాసరావు తదితరులు డిప్యూటీ ఎంపీడీవో వెంకటేశ్వరావును కలిసి వివరణ కోరారు. దీనిపై స్పందించిన అధికారి, ముందస్తు సమాచారం ఇచ్చి త్వరలోనే పాట నిర్వహిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# అకివీడు ఘటనపై ఆందోళన-రఘురామకృష్ణం రాజును అరెస్ట్ చేయాలని డిమాండ్-దళిత నేత నీలం నాగేంద్రరావు



చీరాల, ఏప్రిల్ 7, (క్రైమ్ కౌంటర్): అకివీడు మాలపేట ఘటనపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణం రాజును అరెస్ట్ చేయాలని దళిత నేత నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. మంగళవారం చీరాల అంబేద్కర్ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

అకివీడు మాలపేటలో పోలీస్ బలగాలతో కలిసి వెళ్లి దాడులకు పాల్పడటం, మత ఘర్షణలకు దారి తీసే చర్యలు చేపట్టడం అనైతికమని ఆయన విమర్శించారు.

ఈ ఘటనలో మాలలపై కేసులు నమోదు చేసి, మహిళలు, విద్యార్థులను కూడా అరెస్ట్ చేయడం ప్రభుత్వ వైఖరిని ప్రశ్నించాల్సిన అవసరం ఉందన్నారు.

రాష్ట్రంలో అనుమతి లేని చర్చిలను తొలగించాలనే నిర్ణయం తీసుకుంటే, అదే విధంగా అనుమతి లేని దేవాలయాలు, ఇతర విగ్రహాలను కూడా తొలగించాలని డిమాండ్ చేశారు. ఒకే విధమైన నిబంధనలు అమలు చేయాలని ఆయన సూచించారు.అకివీడు ఘటనపై ప్రధాన రాజకీయ పార్టీలు స్పందించకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా రాష్ట్ర నాయకులు అక్కడికి వెళ్లి బాధితులను పరామర్శించాలని కోరారు. అలాగే ఈ ఘటనపై హైకోర్టులో కేసు వేయాలని కూడా హెచ్చరించారు. ఎస్సీ కమిషన్ స్పందించి ఘటనపై విచారణ చేపట్టి, బాధ్యులపై ఎస్సీ, ఎస్టీ చట్టాల ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

అదేవిధంగా హైదరాబాదులో జరిగిన మరో ఘటనను ప్రస్తావిస్తూ, మతం పేరుతో వివాదాస్పద వ్యాఖ్యలు చేసే నాయకులపై కూడా చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఈ సమావేశంలో మాల మహానాడు జిల్లా కార్యదర్శి కాకుమాను రవి, నాయకులు మేడికొండ మురళి, పత్రాబంగారం, బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు

# అధికారులతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే ప్రవీణ్





క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం : పెదకూరపాడు నియోజకవర్గంలో 2026-27 బడ్జెట్ కేటాయింపుల పై అధికారులతో నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించిన పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ .శాఖల వారీగా అధికారులతో మాట్లాడి బడ్జెట్ కేటాయింపుల పై వివరణాత్మకంగా చర్చించిన ఎమ్మెల్యే.బడ్జెట్ కేటాయింపులన సమర్థవంతంగా నిర్వహించి నిధులను సద్వినియోగం చేసుకునేలా అధికారులు పనిచేయాలన్న ఎమ్మెల్యే.అధికారులు సమర్థవంతంగా పని చేస్తేనే ప్రభుత్వం ప్రజలకు అవసరమైన సేవలను సమర్థవంతంగా అందించే అవకాశం ఉందన్న ఎమ్మెల్యే.ప్రతి శాఖలో ప్రజల నుండి వస్తున్న ఫిర్యాదులను పరిష్కరించి ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాలన్న ఎమ్మెల్యే. ప్రభుత్వం నుండి వచ్చే బడ్జెట్ నిధులను సమర్థవంతంగా వినియోగించి నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేయడంలో తమ వంతు సహకారాన్ని అందించాలన్న ఎమ్మెల్యే.

# చిలక రమణయ్య ని పరామర్శించిన గజ్జల





క్రైం కౌంటర్ కోటేశ్వరరావు సత్తెనపల్లి నియోజకవర్గం : చిలకా రమణయ్యను పరామర్శించిన సత్తనపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి .సత్తెనపల్లి పట్టణంలోని 16వ వార్డుకు చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు చిలకా రమణయ్య ఇటీవల ద్విచక్ర వాహనం ఢీకొని గాయపడ్డారు. మంగళవారం గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి చిలక రమణయ్య నివాసానికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఆయన వెంట పట్టణ కన్వీనర్ సహారా మౌలాలి , చిలక జయపాల్ ,కోడిరెక్క దేవదాసు , తుమ్మల వెంకటేశ్వర్లు , సయ్యద్ గోరా , పెద్దింటి నాగేశ్వరరావు , జూపల్లి పాల్ , గుజ్జర్లపూడి కృపాకర్ రావు ,గుజ్జర్లపూడి నిరంజన్ ప్రకాష్ ,రేపుడి రవితేజ , కంభంపాటి సురేష్ ,నందిగాం అదం , ఇసిరెడ్డి శ్రీనివాసరెడ్డి , నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యాకోబుకి నివాళులర్పించిన డాక్టర్ గజ్జల





క్రైం కౌంటర్ కోటేశ్వరరావు సత్తెనపల్లి నియోజకవర్గం : ములుపూరి యాకోబు కి నివాళులర్పించిన సమన్వయకర్త డాక్టర్ గజ్జలసత్తెనపల్లి పట్టణం 16వ వార్డుకు చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు ములుపూరి యాకోబు అనారోగ్య కారణంగా పరమపదించారు. సమాచారం తెలుసుకున్న సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ గారు యాకోబ్ నివాసానికి వెళ్లి వారి భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ సహారా మౌలాలి , చిలక జయపాల్ ,కోడిరెక్క దేవదాసు , తుమ్మల వెంకటేశ్వర్లు , సయ్యద్ గోరా , పెద్దింటి నాగేశ్వరరావు , జూపల్లి పాల్ , గుజ్జర్లపూడి కృపాకర్ రావు ,గుజ్జర్లపూడి నిరంజన్ ప్రకాష్ ,రేపుడి రవితేజ , కంభంపాటి సురేష్ ,నందిగాం అదం , ఇసిరెడ్డి శ్రీనివాసరెడ్డి , నాయకులు తదితరులు పాల్గొన్నారు

# వైసీపీని వీడి టీడీపీలో చేరిన 50 కుటుంబాలు

ఏప్రిల్ 07 (క్రైమ్ కౌంటర్ న్యూస్): మెంటాడ మండలం పిట్టాడ పంచాయతీ వాణిజ, చీపురు వలస గ్రామాల నుంచి 50 కుటుంబాలు మంగళవారం మంత్రి గుమ్మడి సంధ్యారాణి సమక్షంలో సాలూరులో తెలుగుదేశంలో చేరాయి. భీమన్న దొర, అడివి దొర, గొర్లి తిరుపతి, నవుడు సత్యం, బర్ల దేవి, నవుడు పెద్ద సత్యం తదితర కుటుంబాలు ఈ చేరికలో పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో మెంటాడ మండల అధ్యక్షులు చలుమూరు వెంకటరావు, సీనియర్ నాయకులు రెడ్డి ఆదినారాయణ పాల్గొన్నారు. ఈ సంఘటన విజయనగరం, గజపతినగరం ప్రాంతాలలో జరిగింది.

## ప్రజల వద్దకు ప్రవీణ్ కార్యకర్త ఇంటికి వెళ్లిన శాసనసభ్యులు బాష్యం



(బెల్లంకొండ)(.. క్రైమ్ కౌంటర్ )(నాయక్) బెల్లంకొండ మండలం మచాయపాలెం గ్రామంలో గ్రామ సచివాలయం వద్ద ఏర్పాటుచేసిన ప్రజల వద్దకు ప్రవీణ్ కార్యక్రమం లో భాగంగా 55వ రోజు పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ పాల్గొన్నారు ముందుగా నాయకులు కార్యకర్తలు శాసనసభ్యులకు ఘన స్వాగతం పలికారు నాయకులు కాళ్లగడ్డ మధుమోహన్ బాబు ఇంటికి వెళ్లి అపర భగీరధుడు తెలుగుదేశం పార్టీ సృష్టి కర్త అన్న నందమూరి తారక రామారావు డాక్టర్ అంబేద్కర్ థామస్ మాస్టర్ విగ్రహాలకు పూలమాల వేసి వారికి నివాళు లర్పించారు అనంతరం మధుమోహన్ బాబు ఇంటికి వెళ్లి వాళ్ళ కుటుంబ సభ్యులు తో కలిసి కాసేపు ముచ్చటించారు అనంతరం తెలుగుదేశం కార్యకర్త అంకాలు ను పరామర్శించి యోగక్షేమాలు తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో గుంటూరు మిర్చి యార్డ్ మాజీ చైర్మన్ వెన్నా సాంబశివరెడ్డి, మండల అధ్యక్షుడు అక్కల వెంకటరామిరెడ్డి, మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు పిఎస్కే మస్తాన్ షరీఫ్, సీనియర్ నాయకులు గుడిసె కొండయ్య, మండల మాజీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, వర్ల వెంకటేశ్వర్లు, నియోజకవర్గ బీసీ అధ్యక్షుడు గుంజ గంగారావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు బైసు శ్రీనివాసరావు, రామయ్య, తదితరులు పాల్గొన్నారు

## సగటు భూగర్భ జల మట్టం 6 మీటర్లకు పెంచాలి- కలెక్టర్ కృతిక శుక్లా.



క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట ప్రతినిధి (జి.యం.కె)- జలధార – జలహారతి పథకం ద్వారా జిల్లాలో సగటు భూగర్భ జల మట్టం 6 మీటర్లకు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం జిల్లాలో సగటు భూగర్భ జల మట్టం 9.1 మీటర్లుగా ఉందన్నారు. పది రోజుల్లోగా భూగర్భ జలం మట్టం పెంపుదలే లక్ష్యంగా కాల్వల పూడిక తీత, చెరువుల అనుసంధానం, నీటి పథకాల మరమ్మతులు వంటి కార్యక్రమాలకు ప్రతిపాదనలు పంపి అనుమతులు పొందాలన్నారు. భూగర్భ జల మట్టం ఆందోళనకర స్థాయిలో ఉన్న బొల్లాపల్లి, మాచర్ల, దుర్గి, వెల్దుర్తి, కారంపూడి, గురజాల, మాచవరం, పిడుగురాళ్ల, వినుకొండ మండలాల్లో ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద ఒక్కో నియోజకవర్గానికి రూ. 2.5 కోట్ల నుంచి రూ. 3.5 కోట్ల వరకూ నిధులను జలధార–జలహారతి కార్యక్రమం కోసం వినియోగించాలన్నారు. నీటి మట్టం కొలతల్లో ప్రామాణికంగా ఉండేందుకు నూతన పీజో మీటర్లను కొనుగోలు చేయాలని మంగళవారం అధికారులను ఆదేశించారు.

## ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో న్యూట్రి గార్డెన్ లు అభివృద్ధి చేయండి. -కలెక్టర్ కృతిక శుక్లా.

క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట ప్రతినిధి (జి.యం.కె)- జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో న్యూట్రీ గార్డెన్ లు అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అధికారులను ఆదేశించారు. మండలానికి ఒకటి చొప్పున కమ్యూనిటీ గార్డెన్ ను అభివృద్ధి చేయాలన్నారు. కమ్యూనిటీ గార్డెన్ ఏర్పాటు కోసం క్షేత్రాన్ని ఎంపిక చేయాలని డీపీవోను ఆదేశించారు. డ్వామా శాఖ కమ్యూనిటీ గార్డెన్ అభివృద్ధి,నిర్వహణ బాధ్యతలు చేపట్టాలన్నారు. డ్వాక్రా మహిళలకు కిచెన్ గార్డెన్,మిద్దె తోటల పెంపకంపై శిక్షణ ఇవ్వాలని సూచించారు.న్యూట్రి గార్డెన్ ల కార్యక్రమం కోసం మండల స్థాయి అధికారులకు ఈ వారంలోగా శిక్షణ పూర్తి చేయాలన్నారు.ఈ సందర్భంగా స్థానిక కలెక్టరేట్ లోని ఎస్సార్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలునుంచి కలెక్టర్ కృతిక శుక్లా జలధార – జల హారతి,గ్రామ ఆరోగ్య దర్శిని,న్యూట్రి గార్డెన్ కార్యక్రమాలపై వెబెక్స్ ద్వారా మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.

# క్రికెట్ బెట్టింగ్ రాకెట్ గుట్టురట్టు.- 6గురు అరెస్ట్.





క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట ప్రతినిధి (జి.యం.కె)-పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు జిల్లాలో అల్లర్లు,జూదం,క్రికెట్ బెట్టింగ్ వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతున్నారు. ఆయన పల్నాడు జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన దగ్గర నుండి జిల్లాలో కార్డెన్ సెర్చ్ లు, స్పెషల్ డ్రైవ్ లు, నిర్వహిస్తూ అసాంఘిక కార్యకలాపాలకు, అడ్డుకట్ట వేస్తున్నారు. జిల్లాలోని పోలీస్ యంత్రాంగానికి సూచనలు ఇస్తూ ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నారు. సమాజంలో నేరం జరిగిన తర్వాత తీసుకునే చర్యల కంటే అసలు నేరమే జరగకుండా నిరోధించడమే ఆయన లక్ష్యంగా పని చేస్తున్నారు.ఈ క్రమంలో నరసరావుపేట రెండవ పట్టణ పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు ఎస్పీ ఆదేశాలతో రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న ఆరుగురు నిందితులను ప్రత్యేక విభాగ పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు.ఈ సందర్భంగా జిల్లాలో క్రికెట్ బెట్టింగులు,జూదం, పేకాట వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని ఎస్పీ కృష్ణారావు గట్టిగా హెచ్చరించారు.బెట్టింగ్ నిర్వహించే వారితో పాటు వారికి సహకరించే వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

బెట్టింగ్ నిర్వహణకు ఇళ్లు,గదులు,హోటళ్లు అందించిన వారిపై కూడా చట్టపరమైన కేసులు నమోదు చేయబడతాయని తెలిపారు.

యువత క్రికెట్ బెట్టింగ్ వంటి వ్యసనాలకు దూరంగా ఉండి తమ సమయాన్ని విద్య,ఉద్యోగం,వ్యక్తిగత అభివృద్ధి కోసం వినియోగించుకోవాలని సూచించారు. మంగళవారం రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ లో జరిగిన మీడియా సమావేశంలో ఇన్చార్జి డిఎస్పి ఎం. హనుమంతరావు కేసు వివరాలను వివరించారు

షేక్ ఖాసింషా మరియు షేక్ మస్తాన్ వలి అను ఇద్దరు కలిసి క్రికెట్ మ్యాచ్‌లపై అక్రమంగా డబ్బులు సంపాదించేందుకు ముఠాగా ఏర్పడి క్రికెట్‌పై ఆసక్తి ఉన్న వ్యక్తులను లక్ష్యంగా చేసుకుని వారిని ప్రలోభపెట్టి బెట్టింగ్‌లో పాల్గొనేటట్లు ప్రోత్సహించేవారని తెలిపారు.ఈ క్రమంలో పఠాన్ ఫాజర్ మరియు షేక్ జానీ వద్ద నుండి ఆన్లైన్ బెట్టింగ్ లింకులు పొంది భవనం కృష్ణారెడ్డి,పులి బాబుల్ రెడ్డి,గుజ్జుల ప్రభాకర్ రెడ్డి వద్ద నుండి లింకులు కొనుగోలు చేసి నెట్‌వర్క్‌ను విస్తరించినట్లు తెలిపారు. పోలీసులకు అందిన సమాచారం మేరకు ఐలా బజారులో ఉన్న షేక్ ఖాసింషా నివాసంలో పోలీసులు దాడి నిర్వహించి 6 గురు వ్యక్తులను అరెస్ట్ చేసి వారివద్దనుండి 4,58,000/- రూపాయల నగదు,6 మొబైల్ ఫోన్లు,1 ల్యాప్‌టాప్ స్వాధీనం చేసుకొని గేమింగ్ యాక్ట్ క్రింద వీరిని అరెస్ట్ చేసి కేసు వివరాలు తెలిపారు.

షేక్ ఖాసింషా,
షేక్ మస్తాన్ వలి,
పసుపులేటి నాగరాజు
,శిఖ చక్రవర్తి, షేక్ రఫీ,
పతేలా వెంకటేశ్వరరావు అను ఆరుగురిలో ఒకరు అమరావతి మండలం మల్లాది గ్రామం, ఒకరు ముప్పాళ్ళ గ్రామం, మిగిలిన నలుగురు నరసరావుపేట పట్టణానికి చెందిన వారని తెలిపారు.

పఠాన్ ఫైజర్, షేక్ జానీ, భవనం కృష్ణారెడ్డి,పులి బాబుల్ రెడ్డి,గుజ్జుల ప్రభాకర్ రెడ్డి అనువారు పరారిలో ఉన్నారని త్వరలోనే వారిని కూడా పట్టుకొని అరెస్ట్ చేస్తామని అన్నారు.ఈ అసాంఘిక కార్యకలాపాల వెనుక ఎంతటి వారున్నా వదిలే ప్రసక్తి లేదని ఎస్పీ ఆదేశాల మేరకు వారిని కూడా పట్టుకొని అరెస్ట్ చేస్తామని స్పష్టం చేశారు.

క్రికెట్ బెట్టింగ్,ఆన్లైన్ గ్యాంబ్లింగ్ లాంటి చట్టవిరుద్ధమైన వాటిలో పాల్గొంటే జైలుశిక్ష,జరిమానాలు విధించబడతాయని హెచ్చరించారు.

అనుమానాస్పదంగా బెట్టింగ్ కార్యకలాపాలు కనిపించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని యువత సోషల్ మీడియా,టెలిగ్రామ్, వాట్సాప్ ద్వారా వచ్చే బెట్టింగ్ లింకులు, యాప్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

ఈ కేసును ఛేదించిన ఎస్బి సిఐ.షఫీ నరసరావుపేట రెండవ పట్టణ సిఐ సిహెచ్. ప్రభాకర్,ఎస్ఐ బిఆర్.యాష్ణ మరియు సిబ్బంది ఎస్ డి. సైదా, ఎస్ కె. భాష, కె. శ్రీనివాసరావు లను డీఎస్పీ యం.హనుమంతరావు అభినందించి రివార్డు ను అందజేశారు. కార్యక్రమంలో ఎస్ బి సిబ్బంది,రెండవ పట్టణ పోలీసులు పాల్గొన్నారు.

# పట్టణాలకు దీటుగా నా గ్రామాన్ని అభివృద్ధి చేస్తాను...

తాండ్ర గ్రామ సర్పంచ్ కాయితి ఆశాదీప్ రెడ్డి..




క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి కల్వకుర్తి: -కల్వకుర్తి మండలం తాండ్ర గ్రామంలో 1996,1999 సంవత్సరం లో మొత్తం 10 ఎకరాల భూమి అప్పట్లో ప్రభుత్వం కొనుగోలు చేసి రెవిన్యూ లేఔట్ చేయడం జరిగింది, ఇప్పుడు గ్రామ పంచాయతీ ప్లాట్‌లను డి టి సి పిడైరెక్టరేట్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ లేఅవుట్‌గా మార్చడం జరుగుతుంది,అంటే ఆ భూమికి చట్టబద్ధమైన అనుమతులు, నాణ్యమైన మౌలిక సదుపాయాలు రోడ్లు, పార్కులు కల్పించడం.గత పాలకులు ఆ లేఔట్ లో ఎలాంటి మౌళిక సదుపాయాలు లేకుండానే పట్టాలు ఇచ్చారు, దాని వాళ్ళ ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతారు, ఇప్పుడు ఆ లేఔట్ లో వాటర్ ట్యాంక్, అంగన్వాడీ కేంద్రం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,పార్క్, కరెంటు సదుపాయాలు అన్ని కల్పించి ఇస్తాము.గత పాలకులు పట్టాలు ఇచ్చిన వారిలో మరణించిన వారిని మరియు అనర్హులను గుర్తించి వారిని తొలిగించి వారికి ఇచ్చిన ఇళ్ల స్థలాల స్థానంలో కొత్తగా గ్రామంలో అర్హులైన నిరుపేదలకు గుర్తించి ఇళ్ల స్థలాలు ఇస్తాము.గత 2 రోజుల కిందట గ్రామ పర్యటనకు వచ్చిన జిల్లా కలెక్టర్ తో చర్చించడం జరిగింది, దీనికి సానుకూలంగా స్పందించి త్వరలోనే డిటిసిపి గా మార్చి ఇళ్ల పట్టాలు తహసీల్దార్ తో ఇప్పించడం జరుగుతుంది, ఎ ఒక్క నిరుపేద కుటుంబానికి అన్యాయం జరగదు తాండూర్ సర్పంచ్ ఆశదీప్ రెడ్డి ఒక ప్రకటనలు తెలిపారు.

# తీరాభివృద్ధి పేరుతో చేపడుతున్న అక్రమ నిర్మాణాలు ఆపాలి

**మత్స్యకారుల జీవనోపాధికి ఎలాంటి భంగం కలగకుండా చూడాలి మాజీ ఎం ఎల్ ఎ ఆమంచి కృష్ణమోహన్**



చీరాల, ఏప్రిల్ 7 (క్రైమ్ కౌంటర్): మంగళవారం తీర ప్రాంతంలో పర్యాటక అభివృద్ధి చేపట్టేటప్పుడు అటవీ, పర్యావరణ సంరక్షణ చట్టాలను కచ్చితంగా అమలు చేస్తూ, మత్స్యకారుల జీవనోపాధికి ఎలాంటి భంగం కలగకుండా చూడాలని చీరాల మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ పేర్కొన్నారు. మంగళవారం చీరాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తీర ప్రాంతాల్లో కోస్టల్ రెగ్యులేషన్ జోన్ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ రిసార్టుల నిర్మాణాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. రిసార్టుల పేరిట లాడ్జ్‌లు నిర్మించడం వల్ల అసలు పర్యాటక అభివృద్ధి దెబ్బతింటోందని తెలిపారు. వేటపాలెం మండలం చల్లారెడ్డిపాలెం గ్రామపంచాయతీ పరిధిలో సముద్రతీరానికి ఆనుకుని ఉన్న ప్రాంతాల్లో అక్రమంగా రిసార్టులు నిర్మిస్తున్నారని, అలాగే కఠారివారిపాలెం వద్ద నాన్ డెవలప్మెంట్ జోన్ పరిధిలో వ్యవసాయ భూములను అక్రమ లేఅవుట్లుగా మార్చుతున్నారని విమర్శించారు.ఇలాంటి అక్రమాలపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులే అనుమతులు మంజూరు చేస్తున్నారని, ఇది అధికార దుర్వినియోగానికి నిదర్శనమని అన్నారు. పంచాయతీ కార్యదర్శులకు ఇలాంటి అనుమతులు ఇచ్చే అధికారం లేదని స్పష్టం చేశారు. సునామీ వంటి విపత్తులకు గురయ్యే నిషేధిత ప్రాంతాల్లో కూడా రియల్ ఎస్టేట్ వ్యాపారులు లేఅవుట్లు వేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. పొట్టి సుబ్బయ్యపాలెం తీరంలో ఇలాంటి అక్రమాలు జరుగుతున్నాయని చెప్పారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ వినయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు. చీరాల తీరప్రాంతంలో ఇలాంటి అక్రమ లేఅవుట్లు విస్తృతంగా ఉన్నాయని, ప్రజలు స్థలాలు కొనుగోలు చేసే ముందు పూర్తి వివరాలు తెలుసుకుని నిర్ణయం తీసుకోవాలని సూచించారు.ప్రజల ప్రయోజనాలు, ప్రాంత అభివృద్ధినే దృష్టిలో ఉంచుకుని తాను రాజకీయాలు చేస్తున్నానని, భవిష్యత్తులో కూడా అదే పంథాను కొనసాగిస్తానని ఆమంచి కృష్ణమోహన్ తెలిపారు.

# క్రైమ్ కౌంటర్ ప్రకాశం

బుధవారం 08 ఏప్రిల్ 2026


## అకాల వర్షాలతో పంటల దెబ్బతిన్న రైతులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలి


*పిడుగుపాటు వల్ల మృతి చెందిన రైతుల, వలస కూలీల కుటుంబాలకు 50 లక్షల రూపాయలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలి*

*షేక్ సైదా ఏఐసీసీ అధికార ప్రతినిధి, ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు*



**క్రైమ్ కౌంటర్ న్యూస్...మార్కాపురం జిల్లా...**వెలిగొండ ప్రాజెక్టు పనులను పరిశీలించడానికి బయలు దేరిన రాష్ట్ర జనవనరులు శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు వెలిగొండ ప్రాజెక్ట్ పరిశీలించడానికి శ్రీశైలం కొల్లం వాగు నుండి ప్రయాణిస్తున్న మన ఎమ్మెల్యే కందుల.. రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు....

## ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఈ రోజు సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ రోజు. ఇర్ఫాన్




**క్రైమ్ కౌంటర్ న్యూస్...మార్కాపురం జిల్లా....** మన రాజధాని అమరావతికి పూర్తిస్థాయి చట్టబద్ధత కల్పిస్తూ, 'ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ (సవరణ) చట్టం–2026' కు గౌరవ భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము ఆమోదముద్ర వేసి, గెజిట్ విడుదల చేయడం పట్ల రాష్ట్ర ప్రజలందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఇర్ఫాన్ మన రాజధానిని ఏ శక్తీ కదల్చలేనంతగా చట్టబద్ధమైన రక్షణ కల్పించిన గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ కి ఆంధ్రప్రదేశ్ ప్రజల తరఫున నా కృతజ్ఞతలు. అలాగే, రాజధాని నిర్మించాలనే పట్టుదలతో, ఎన్ని అడ్డంకులు ఎదురైనా వెనకడుగు వేయకుండా పోరాడి విజయం సాధించిన మన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు కి, డిప్యూటీ సీఎం శ్రీ పవన్ కళ్యాణ్ కి, నిరంతరం అమరావతి కోసం కృషి చేసిన మన ఐటీ, విద్యా శాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ కి ధన్యవాదాలు. ఈ విజయం అమరావతి రైతన్నలది. రాజధాని కోసం భూములిచ్చి, త్యాగమూర్తులకు నా వందనాలు. సుదీర్ఘ , పోరాటానికి నేడు న్యాయం జరిగింది. మీ పోరాటమే నేటి ఈ చారిత్రాత్మక విజయానికి పునాది. మార్కాపురం జిల్లా గిద్దలూరు నియోజకవర్గం మైనారిటీ నాయకులు...

## తీరు మారకపోతే చర్యలు ! ఎం ఎల్ ఏ ఇంటూరి



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** మున్సిపాలిటీ పరిధిలో శానిటేషన్ విభాగం పనితీరు సరిగాలేదని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పారిశుద్ధ్య సిబ్బందిపై పర్యవేక్షణ సరిగా లేదన్నారు. మున్సిపల్ కార్యాలయానికి ఆయన మంగళ వారం ఆకస్మికంగా వెళ్లారు. కమిషనర్ అనూషతోపాటు శానిటేషన్ సూపర్వైజర్లు, మేస్త్రిలతో సమీక్ష చేశారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీలో పారిశుధ్యం సరిగాలేదంటూ ప్రజల నుంచి ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయని పేర్కొన్నారు. కొన్నిచోట్ల రోజుల తరబడి కాలువల్లో చెత్తను క్లియర్ చేయడం లేదని, మరికొన్నిచోట్ల తూతూమంత్రంగా పనిచేస్తుండడం వల్ల దుర్వాసన వస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్కడెక్కడ అలాంటి పరిస్థితి ఉందో, వార్డుల వారీగా ఆయన వివరించారు. కమిషనర్ ఒక్కరే సక్రమంగా పనిచేస్తే సరిపోదని, సిబ్బంది మొత్తం బాధ్యతతో పనిచేసినప్పుడే శుభ్రమైన వాతావరణం ఏర్పడి ప్రజల హర్షిస్తారని తెలిపారు. ముందుగా చెత్త పేరుకుపోయే బ్లాక్ స్పాట్స్ ను గుర్తించి నిరంతరం పర్యవేక్షించాలని చెప్పారు. దుకాణదారులు, తోపుడు వ్యాపారులు రాత్రిపూట చెత్తను రోడ్లు, సైడ్ కాలవల్లో ఇష్టానుసారంగా వేస్తున్నారని అసంతృప్తి వ్యక్తం చేశారు. అలాంటివారికి పారిశుధ్యంపై ఎందుకు అవగాహన కల్పించడం లేదని కమిషనర్ ను ప్రశ్నించారు. వారందరికీ అవగాహన కల్పించాలని, అప్పటికి మార్పు రాకపోతే జరిమానాలు విధించాలని సూచించారు. పారిశుధ్య సిబ్బంది ఎవరైనా నిర్లక్ష్యంగా ఉంటే, వారిని వెంటనే తొలగించాలని ఆదేశించారు. మరో వారం రోజుల్లో మున్సిపాలిటీలో పరిస్థితి చక్కబడాలని ఆయనఅధికారులతో అన్నారు. వారం తర్వాత ప్రతిరోజూ ఉదయాన్నే తాను స్వయంగా వార్డుల్లో పర్యటనకు వస్తానని చెప్పారు.

**క్రైమ్ కౌంటర్ న్యూస్....** పొదిలి (ఏప్రిల్ 7) అకాల వర్షాలతో, వడగండ్ల వానతో కోస్తా, ఉత్తరాంధ్ర జిల్లాలలో తీవ్ర నష్టం పిడుగులు పడటంతో దాదాపు 9 మంది రైతులు వ్యవసాయ కూలీలు మృతి చెందారని,మరో 6 మంది తీవ్ర గాయాలతో వివిధ హాస్పిటల్లో చికిత్స పొందు తున్నారనీ,ఒక్క ఉమ్మడి ప్రకాశం జిల్లాలోనే! ఆరు మంది మృత్యువాత పడ్డారు మృతి చెందిన కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం వితోధికంగా ఆదుకోవా లని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ సైదా నేడు పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ అకాల వర్షాల వల్ల వరి, మామిడి తోటలు,మొక్కజొన్న లాంటి పంటలు పూర్తిగా దెబ్బ తిన్నా యనీ,అనేక వాణిజ్య, మరియు కూరగాయల పంటలు దెబ్బతిన్నా యి ఓ పక్క పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక! రైతన్నలు అల్లాడుతుంటే,!అకాల వర్షాలు రైతుల పాలిట శాపంగా మారాయనీ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి పంట నష్ట పరిహారం చెల్లించి రైతాంగాన్ని ఆదుకోవాలని కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలను కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందాని ఆయన తెలిపారు. వడగండ్ల వానతో మృతి చెందిన తొమ్మిది కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్క



కుటుంబా నికి 50 లక్షల చొప్పుననష్టపరిహారం చెల్లించాలని షేక్ సైదా ప్రభుత్వాన్ని కోరారు.....

## వేసవి సెలవుల్లో సరదా కోసం ఈతకు వెళ్లి ప్రాణాల మీదకు తెచ్చుకోకండి: ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ వి.హర్షవర్ధన్ రాజు,ఐపీఎస్.,

పిల్లలు ఈతకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని కోరిన జిల్లా ఎస్పీ




**క్రైమ్ కౌంటర్ న్యూస్... ప్రకాశం జిల్లా....** పరీక్షలు ముగిసి వేసవి సెలవులు ప్రారంభమవుతున్న నేపథ్యంలో విద్యార్థులు, చిన్నారుల భద్రతపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని మంగళవారం ఒక ప్రకటనలో జిల్లా ఎస్పీ కోరారు. సరదా కోసం పిల్లలు, యువకులు గ్రామాలు, పట్టణాల శివార్లలోని కుంటలు, చెరువులు, కాలువలు, బావుల వద్దకు లేదా ఈతకు వెళ్లకుండా జాగ్రత్తపడాలని సూచించారు. గతంలో ఇలాంటి ప్రమాదకర జలాశయాల్లోకి వెళ్లి పలువురు మృత్యువాత పడి కుటుంబాలకు తీరని విషాదం మిగిల్చిన సంఘటనలు ఉన్నాయని ఎస్పీ ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తల్లిదండ్రులు నిరంతరం నిఘా ఉంచాలని కోరారు.

ఈతకు వెళ్లే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే సరదాగా వెళ్లిన పిల్లలు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని జిల్లా ఎస్పీ , హెచ్చరించారు.

వేసవి సెలవుల్లో పిల్లలు ఎక్కడికి వెళ్తున్నారో తల్లిదండ్రులు గమనిస్తూ, వారు ఈతకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఈత రాకపోతే కలిగే ప్రమాదాల గురించి చిన్నారులకు అవగాహన కల్పించాలని సూచించారు.

జలాశయాలు, బావులు, కాలువలు, చెరువులు, కుంటల్లో ఈత కొట్టేముందు, ఈత తెలిసిన వారు కూడా నీటి లోతును కర్రల సాయంతో ముందుగా పరిశీలించుకోవాలన్నారు. నీటి ప్రవాహ వేగం ఎక్కువగా ఉంటే ఈతకు వెళ్లకూడదని, విహారయాత్రలు లేదా తీర్థయాత్రలకు వెళ్లినప్పుడు లోతు తక్కువగా ఉన్న ప్రదేశాల్లోనే స్నానం చేయాలని, లోపలికి వెళ్లరాదని, ఈత రాకపోయినా స్నేహితులు బలవంతం చేయకూడదని స్పష్టం చేశారు.

జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో చెరువులు, కొలనులు, జలపాతాలు, నీటి కుంటలు, ఏరుల వద్దకు ఎవరూ ఈతకు వెళ్లకుండా పోలీసులు ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ , ఆదేశించారు. చెరువులు, బావులు, కాలువల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి, నీటి లోతును తెలియజేసే సూచనలు ఏర్పాటు చేయాలని, అవసరమైన చోట ముళ్ల కంచెలు ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే చిన్నారులు ఈతకు వెళ్లకుండా తగిన జాగ్రత్తలు గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.

ఏదైనా అత్యవసర పరిస్థితి లేదా ప్రమాదం సంభవించిన వెంటనే డయల్ 112 కు లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలన్నారు....

## హత్యలు, అబద్దాలు వైసీపీ నేతల డీఎన్ఏగా మారింది: మంత్రి అనగాని సత్యప్రసాద్




**అమరావతి, ఏప్రిల్ 07 (క్రైమ్ కౌంటర్ న్యూస్):**'వీకెండ్ కామెంట్ బై ఆర్కే' కథనంపై వైసీపీ రాద్ధాంతం చేసింది. ఇవాళ(మంగళవారం) హైదరాబాద్‌లోని ఏబీఎన్–ఆంధ్రజ్యోతి కార్యాలయం దగ్గర వైసీపీ శ్రేణులు తీవ్ర ఆందోళనకు దిగారు. ఏబీఎన్ ఆంధ్రజ్యోతి లక్ష్యంగా ఆందోళనకారులు వికృత క్రీడలు సాగించారు. కార్యాలయం లోపలికి ప్రవేశించేందుకు వైసీపీ శ్రేణులు ప్రయత్నించారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు వారిని అడ్డుకున్నారు. వైసీపీ వికృత చర్యలపై రాష్ట్ర మంత్రులు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏబీఎన్–ఆంధ్రజ్యోతి సంస్థలపైప్రసాద్ స్పందించారు. ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయాలపై వైసీపీ మూకల దాడులు దారుణమన్నారు. దాడులు, దౌర్జన్యాలు, హత్యలు, అబద్దాలు వైసీపీ నేతల డీఎన్ఏగా మారిందంటూ మంత్రి సత్యప్రసాద్ మండిపడ్డారు. ప్రశ్నించే మీడియా గొంతు నొక్కేందుకే వైసీపీ దాడులకు పాల్పడుతోందని తెలిపారు. అధికారంలో ఉండగా చేసిన అరాచకానికి ప్రతిఫలంగానే ప్రజలు 11 సీట్లు ఇచ్చారని, అయినప్పటికీ బుద్ధి రాక రప్పా.. రప్పా అంటూ బెరి తెగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మావిగన్‌తో నవ్వుల పాలైన వైసీపీ దాడుల రూపంలో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడించారు.

## విధ్వంసం, అహంకారం జగన్ నైజం: యనమల

**అమరావతి, ఏప్రిల్ 07 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** 'విధ్వంసం, అహంకారం జగన్ నైజం. అతనికి రాష్ట్ర ప్రయోజనాలు పట్టవు' అని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు సోమవారం అన్నారు. 'అమరావతిపై నిత్యం విషం చిమ్ముతున్న జగన్... తాజాగా మావిగన్ పేరుతో మరోసారి తన అసలు రూపాన్ని బయటపెట్టుకున్నారు. రాష్ట్ర విభజన వల్ల దశ దిశ లేకుండా పోయిన ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణానికి సీఎం చంద్రబాబు రేయింబవళ్లు శ్రమిస్తుంటే జగన్ జీర్ణించుకోలేకపోతున్నారు. కోర్టులన్నా, చట్టసభలన్నా జగన్‌కి గౌరవం లేదు. 2019లో ప్లాన్ ఏతో జగన్ రాష్ట్ర ప్రజలను వంచించారు. మళ్లీ అధికారంలోకి వస్తే ప్లాన్ బీతో మళ్లీ మరోసారి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తానని జగన్ చెబుతున్నారు. రాష్ట్రాభివృద్ధికి ఎంతో కీలకమైన రాజధాని విషయంలో జగన్ ఏకపక్షంగా వ్యవహరిస్తుండటం అతని విధ్వంసకర నైజానికి నిదర్శనం' అని విమర్శించారు.



## స్పెషల్ ఆఫీసర్ను కలిసిన.. అంచూరి వెంకటరెడ్డి, పాలపర్తి రమణయ్య



**పామూరు, ఏప్రిల్ 7, క్రైం కౌంటర్** సర్పంచుల పదవీకాలం అయిపోయిన సందర్భంగా పామూరు పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ఎల్ బ్రహ్మయను పామూరు మండల టిడిపి ఉపాధ్యక్షుడు అంచూరి వెంకటరెడ్డి, గోపాలపురం నీటిపారుదల సంఘం అధ్యక్షుడు పాలపర్తి రమణయ్య లు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## గుక్కెడు మంచినీటిని అందించరా సార్..




**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** పట్టణంలోని ఆర్టీసీ డిపోలో ఉన్న ఆర్ ఓ ప్లాంట్ ద్వారా మంచినీరు సరఫరా సక్రమంగా జరగనం దున మంచినీటి కోసం తీవ్ర ఇక్కట్లకుగురివుతున్నారు. వేసవికాలం కావడంతో ప్రయాణికులు, ఆర్టీసీ సిబ్బంది మంచినీటి కొరకు ఆగచాట్లుపడుతున్నారు. తరుచూ మంచినీటి సరఫరా జరగనందున ప్రయాణికులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి మంచినీటి సరఫరాను సక్రంగా అందే విధంగా చర్యలను తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

---

హైదరాబాద్‌లో ఇటీవల ఒక రెస్టారెంట్‌లో పురుగులు పట్టిన, మూడు రోజుల క్రితం మళ్లీ వేడి చేసిన బిర్యానీని అమ్ముతున్న ఘటన కారణంగా, ఆన్‌లైన్‌లో చికెన్ బిర్యానీ ఆర్డర్ చేయవద్దని ఈ టెక్స్ట్ హెచ్చరిస్తోంది.రెస్టారెంట్ ఘటన: హైదరాబాద్‌లోని బంజారా హిల్స్‌లో ఉన్న 'లక్కీ బిర్యానీ అండ్ షవర్మా' రెస్టారెంట్‌లో ఒక కస్టమర్ ఆర్డర్ చేసిన బిర్యానీ పాడైపోయిందని కనుగొన్నారు.పోలీసు చర్య: రెస్టారెంట్‌లోని రెండు ఫ్రిజ్‌లలో పాత బిర్యానీ ప్యాకెట్లు, ఎలుకలు, బొద్దింకలను పోలీసులు కనుగొన్నారు. యజమాని ఇర్ఫాన్‌పై కేసు నమోదు చేసి, ఆ ప్రాంగణాన్ని సీల్ చేశారు.హెచ్చరిక: ఆన్‌లైన్‌లో ఆహారాన్ని ఆర్డర్ చేసేటప్పుడు వినియోగదారులు జాగ్రత్తగా ఉండాలని సూచించడమైనది

---

## వారి చొరవతోనే అమరావతి అజరామరం: రాజధాని రైతులు





**అమరావతి, ఏప్రిల్ 07 (క్రైమ్ కౌంటర్ న్యూస్):**రాజధానిగా అమరావతి చట్టబద్ధత, గెజిట్ విడుదలపై ఏపీ హైకోర్టు న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు. హైకోర్టు సమీపంలో న్యాయవాదుల ఆధ్వర్వంలో అమరావతి విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో రాజధాని రైతులు, మహిళలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. న్యాయమూర్తుల బంగ్లాల నుంచి హైకోర్టు వరకు ర్యాలీగా వెళ్లారు. ఆపై న్యాయస్థానం వద్ద జాతీయ పతాకానికి న్యాయవాదులు, రైతులు నమస్కారం చేశారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. రాజధాని అమరావతిని కాపాడిన ప్రాణదాతగా నాటి మండలి చైర్మన్ మహ్మద్ షరీఫ్‌కు పువ్వులు ఇచ్చి కృతజ్ఞతలు తెలిపారు రాజధాని రైతులు.న్యాయస్థానం, శాసనమండలి చొరవతో అమరావతి అజరామరమైందని రైతులు తెలిపారు. హైకోర్టు ముందున్న త్రివర్ణపతాకం ఎదుట నిలబడి 'జై అమరావతి' అంటూ నినాదాలు చేశారు. అమరావతిని కాపాడినందుకు హైకోర్టుకు రైతులు హారతి పట్టి, సాష్టాంగ నమస్కారం చేశారు. హైకోర్టు వద్ద సంబరాల్లో శాసనమండలి మాజీ చైర్మన్ మహమ్మద్ షరీఫ్, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్య రావు, రెరా చైర్మన్ శివారెడ్డి, గ్రంధాలయ కార్పొరేషన్ చైర్మన్ గోనుగుండ్ల కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## ఉన్నత విద్యపై సీఎం చంద్రబాబు స్పెషల్ ఫోకస్.. అధికారులకు కీలక ఆదేశాలు

**అమరావతి, ఏప్రిల్ 07 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా తీసుకున్న పథకాలు, కార్యక్రమాలను పక్కా ప్రణాళికలతో అమలు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయడంతోపాటు.. సంతృప్తి కలిగించే రీతిలో సేవలు అందించినప్పుడే మంచి ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకునే విషయంలో ఎలాంటి జాప్యం జరగకూడదని ఆదేశించారు. ఈరోజు (మంగళవారం) ఆర్టీజీస్ నుంచి వివిధ శాఖల పనితీరుపై సీఎం సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... ఈ ఏడాదిలో మరోసారి సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. ఆ దిశగా గృహ నిర్మాణ శాఖ వేగంగా పనిచేయలని మార్గనిర్దేశం చేశారు. టిడ్కో ఇళ్లు కాకుండానే మరో 5 లక్షలకు ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసి లబ్దిదారులకు అందించాలని ఆదేశించారు. ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసే విషయంలో ఎక్కడా ఆలస్యం కాకూడదని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం చేయని విధంగా తాము ఇళ్ల నిర్మాణం చేపడుతున్నామని వివరించారు. లబ్ధిదారుల్లో సంతోషం వ్యక్తమవుతోందని.. ఇది కొనసాగాలని అన్నారు. ఇళ్ల నిర్మాణంతోపాటు ఇంటి స్థలాల పంపిణీ ప్రక్రియను వీలైనంత త్వరగా ప్రారంభించాలని సూచించారు. సుమారు 2 లక్షల మంది ఇళ్ల స్థలాలు కోరినట్లు సర్వేలో తేలిందన్నారు. ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇళ్ల నిర్మాణాన్ని ఎంత వేగంగా చేపడుతున్నారో.. ఇళ్ల స్థలాల పంపిణీని కూడా అదే స్థాయిలో చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని మార్గనిర్దేశం చేశారు. ఇక వర్షాకాలంలో ఇసుక సరఫరాలో ఇబ్బందులు రాకుండా ఇప్పటి నుంచే జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ఇసుకను ఉచితంగా ఇస్తున్నామని.. ప్రభుత్వానికి వచ్చే ఆదాయాన్ని వదులుకుంటున్నామన్నారు. రీచుల వద్ద, స్టాక్ యార్డుల వద్ద రవాణా పేరుతో కానీ... ఇతర పేర్లతో ఎక్కువ ఛార్జీలు వసూలు చేయడానికి వీల్లేదని హుకుం జారీ చేశారు. ఈ విషయంపై పటిష్ఠ నిఘా పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు.

కాలేజ్ కరిక్యులంను రీ-స్ట్రక్చర్ చేయాలి

"కాలేజీ విద్యను మరింత పటిష్టంగా తీర్చిదిద్దాలి. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా కాలేజీ విద్యను రీ-ఓరియేంటేషన్ చేయాల్సి ఉంది. ఈ మేరకు అధ్యయనం చేయండి. యూనివర్శిటీలతో నిత్యం అనుసంధానం చేసుకోవాలి. ట్రెడిషన్ కోర్సులతో పాటు... డిమాండ్ ఉన్న కోర్సులను, కొత్త కరిక్యులంను ప్రవేశపెట్టేలా కసరత్తు చేయాలి. ఈ మేరకు కరికుల్యంను రీ-స్ట్రక్చర్ చేసేలా చూడాలి. అలాగే యూనివర్శిటీల ర్యాంకింగులు కూడా మరింతగా పెరగాల్సి ఉంది. విశాఖలోని ఆంధ్రా యూనివర్శిటీతోపాటు... మిగిలిన యూనివర్శిటీలు కూడా ర్యాంకింగులను మరింతగా పెంచుకోవాల్సి ఉంది. ఇదే సందర్భంగా హయ్యర్ ఎడ్యుకేషనల్




కౌన్సిల్ కూడా మరింత యాక్టివ్‌గా ఉండాలి. ఈ మేరకు విద్యా శాఖ అధికారులు కృషి చేయాలి. మధ్యాహ్న భోజన పథకం విషయంలో ఎలాంటి ఫిర్యాదులు కానీ... విమర్శలు కానీ రాకూడదు. శాప్ విభాగం తన యాక్టివిటీని మరింత పెంచుకోవాలి. 5కే రన్ వంటి కార్యక్రమాలు చేపట్టాలి. ప్రజల్లో, యువతలో ఆరోగ్య రక్షణ పట్ల అవగాహన కల్పించేలా శాప్ చర్యలు చేపట్టేలా శాప్ చర్యలు తీసుకోవాలి. రోడ్డు ప్రమాదాలు తగ్గించేలా చర్యలు తీసుకోవాలి. ప్రజల్లో అవగాహన కల్పించాలి. ట్రిపుల్ రైడింగ్ వల్ల ఎక్కువ ప్రమాదాలు.. మరణాలు జరుగుతున్నాయి. ఇలాంటి వాటిని నివారించాలి. కఠినంగా నిబంధనలు అమలు చేయడానికంటే ముందు... ప్రజలను ఎడ్యుకేట్ చేయాలి. హెల్మెట్ వల్ల ప్రమాదాల నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించాలి. ట్రాఫిక్ నిబంధనలు తమ కోసమేననేది ప్రజలు అర్థం చేసుకునేలా అవగాహన కల్పించాలి. విద్యుత్, కేబుల్ తీగలు కిందకు వేలాడుతున్న కారణంగా అగ్ని ప్రమాదాలు జరిగి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇలాంటివి ఇకపై జరగడానికి వీల్లేదు' అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

పిడుగుపాటుపై మరింత అప్రమత్తత అవసరం

'పిడుగు పాటుకు ప్రజల ప్రాణాలు పోకూడదనే ముందస్తుగా అలెర్ట్ మెసేజ్‌లు పంపిస్తున్నాం...అయినా అక్కడక్కడా మరణాలు సంభవిస్తున్నాయి. టెక్నాలజీని వినియోగిస్తున్నాం... కానీ ప్రజల్లో దానిపై అవగాహన కలిగించేలా చేయకుంటే ఏం ఉపయోగం...? ఫోన్లల్లో మెసేజీలు పెట్టడమే కాదు... క్షేత్ర స్థాయిలో ఉన్న సిబ్బందినీ అలెర్ట్ చేయాలి. అలాగే ఫలానా టవర్ లోకేషన్ పరిధిలో పిడుగులు పడే ప్రమాదం ఉందని నెట్ వర్క్ ద్వారా ప్రజలకు తెలియచేసేలా చూడాలి' అని సీఎం ఆదేశించారు. సమీక్ష అనంతరం ఆర్టీజీఎస్ రూపొందించిన అవేర్2.0 మొబైల్ యాప్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సమీక్ష సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## తప్పు చేసిన వారు ఎప్పటికీ కాలం నుంచి తప్పించుకోలేరు: కొల్లు రవీంద్ర



**అమరావతి, ఏప్రిల్ 07 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఆఫీస్‌పై వైసీపీ దాడిని మంత్రి కొల్లు రవీంద్ర ఖండించారు. రాజధాని విషయంలో జగన్ రెడ్డి వైఖరిని ప్రశ్నిస్తే దాడులు చేస్తారా అని ప్రశ్నించారు. రౌడీమూకలతో కలిసి మాజీ మంత్రులు మీడియా సంస్థపై దాడి చేయడం దుర్మార్గమన్నారు. వైసీపీ రాక్షస సంస్కృతికి ఈ దాడి నిదర్శనమని చెప్పుకొచ్చారు. సొంత మీడియాలో ఎవరిపై ఎలాంటి ఆరోపణలైనా చేస్తూ.. వారి వైఫల్యాలను ప్రశ్నిస్తే దాడులా అని నిలదీశారు.

ఐదేళ్ల పాలనలో ఆంధ్రజ్యోతి, ఏబీఎన్‌తో పాటు అనేక మీడియా సంస్థలపై వైసీపీ వేధింపులకు పాల్పడిందని మంత్రి ఆరోపించారు. జగన్ పాలనలో జీవో 2430 ద్వారా ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించకూడదు అంటూ మూర్ఖంగా వ్యవహరించారని గుర్తుచేశారు. ఇప్పుడు ఏకంగా ప్రశ్నించే వారిపై దాడులు అత్యంత సిగ్గు చేటని మండిపడ్డారు. జగన్ రెడ్డి మూర్ఖత్వాన్ని, రాక్షస ప్రవృత్తిని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. తప్పు చేసిన వారు ఎప్పటికీ కాలం నుంచి తప్పించుకోలేరని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

లోపాలను ఎత్తి చూపితే అంత ఉలుకెందుకో: ఎమ్మెల్యే సోమిరెడ్డి

వైసీపీలో లోపాలని ఎత్తి చూపితే అంత ఉలుకెందుకో అని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రశ్నించారు. ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయాలపై వైసీపీ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. 'రాజధాని విషయంలో జగన్ ఏం చెబితే దానికి ఎస్ అనేందుకు వైసీపీ నేతలు సిద్ధపడ్డారు' అని మాత్రమే ఏబీఎన్ సంస్థల ఎండీ రాధాకృష్ణ అన్నారని చెప్పారు. 'మొదటేమో అమరావతి అంటే జైకొట్టారు.. ఆ తర్వాత మూడు రాజధానులంటే ఆహా... ఓహో... అన్నారు. ఇప్పుడు మావిగన్ అంటే జేజేలు పలుకుతున్నారు' అంటూ విమర్శించారు. 'వీకెండ్ కామెంట్ బై ఆర్కే'లో రాధాకృష్ణ చేసిన వ్యాఖ్యానంలో తప్పేముందని ఎమ్మెల్యే ప్రశ్నించారు. అభ్యంతరం ఉంటే ఖండన ఇచ్చుకోండి... అంతే కానీ దాడులకు తెగబడుతారా. వైసీపీ నేతల తీరు చాలా అభ్యంతకరంగా ఉంది. పద్ధతి మార్చుకోవాలి' అని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి హితవు పలికారు.

దాన్ని అడ్డుకోవడం జగన్ తరం కాదు: ప్రత్తిపాటి పుల్లారావు

భౌతిక దాడులతో మీడియా స్వేచ్ఛను అడ్డుకోవడం జగన్ తరం కాదని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు స్పష్టం చేశారు. ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కథనాలు.. రాధాకృష్ణ రాతలు నిప్పు కణికలు అని చెప్పుకొచ్చారు. మావిగన్ ప్రతిపాదన వైసీపీలో ముసలం పుట్టించిందన్నారు. తన పిచ్చి ఆలోచనను వ్యతిరేకించిన సొంత పార్టీ నేతల్ని కట్టడిచేయలేక, అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికే.. ఏబీఎన్ ఆంధ్రజ్యోతిపై దాడులను జగన్ ప్రోత్సహిస్తున్నారని ప్రత్తిపాటి పుల్లారావు ఆరోపించారు.

దాడులే అవసరం లేదు: ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి

వైసీపీ... మావిగన్ నష్టాన్ని మాఫీ చేసుకునేందుకే పత్రిక, మీడియా కార్యాలయాలపై ప్రత్యక్ష దాడులకి తెగపడుతోందని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మండిపడ్డారు. పత్రికలు, మీడియాల్లో వార్తలు వస్తే, ఇబ్బందులని వ్యక్తపరచడానికి అనేక మార్గాలు ఉన్నాయని.. దాడులే అవసరం లేదన్నారు. సాక్షి పత్రిక, టీవీల్లో వచ్చే వార్తలకి... ప్రతి రోజూ ఆ కార్యాలయాలపై దాడులు చేయాలని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు.

బెదిరించి నిజాలను ఆపలేరు: వెంకట సుబ్బారావు

ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయంపై వైసీపీ దాడికి యత్నించడాన్ని శ్రీశైలం దేవస్థానం పాలకమండలి సభ్యులు బోడేపూడి వెంకట సుబ్బారావు తీవ్రంగా ఖండించారు. రాజధాని అంశంపై ప్రశ్నించినందుకే మీడియాపై దాడి దుర్మార్గమని మండిపడ్డారు. మీడియా స్వేచ్ఛపై దాడులు ప్రజాస్వామ్యానికి ముప్పన్నారు. రౌడీ మూకలతో మీడియా కార్యాలయాలపైకి వెళ్లడం వైసీపీ సంస్కృతికి నిదర్శనమన్నారు. భయపెట్టే రాజకీయాలకు ప్రజలు ఇప్పటికే తీర్పు ఇచ్చారని.. మీడియాను బెదిరించి నిజాలను ఆపలేరని వెంకట సుబ్బారావు స్పష్టం చేశారు.

ఆ పత్రికకు విలువలు ఉన్నాయా: సయ్యద్ రఫీ

ఆంధ్రజ్యోతి కార్యాలయాలపై జగన్ రెడ్డి చేస్తున్న దాడులను టీడీపీ అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ ఖండించారు. మావిగన్‌పై ప్రజల్లో వచ్చిన వ్యతిరేకతను కప్పిపుచ్చుకోవటానికి ఈ డైవర్షన్ డ్రామా నడుపుతున్నారని ఆరోపించారు. సాక్షి పత్రికకు విలువలు ఉన్నాయా అని సయ్యద్ రఫీ ప్రశ్నించారు.

## ఏపీలో ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ ఆసుపత్రుల సమ్మె విరమణ

అమరావతి, ఏప్రిల్ 7: ఆంధ్రప్రదేశ్‌లో ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలోని స్పెషాలిటీ ఆసుపత్రుల్లో జరుగుతున్న సమ్మెను విరమించినట్లు స్పెషాలిటీ ఆసుపత్రుల అసోసియేషన్ ప్రకటించింది. ప్రభుత్వం కొద్దిసేపటి క్రితం ఇచ్చిన హామీల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు అసోసియేషన్ తెలిపింది. 10 రోజుల్లో వెయ్యి కోట్ల రూపాయలు చెల్లిస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీని ఆమోదించి సమ్మెను విరమించినట్లు ఆసుపత్రుల యాజమాన్య సంఘం ప్రకటించింది. 10 రోజుల్లో బకాయిలు చెల్లించని పక్షంలో మళ్లీ వైద్య సేవలను పూర్తిగా నిలిపివేస్తామని అసోసియేషన్ హెచ్చరించింది. ప్రభుత్వంతో జరిపిన చర్చల సమావేశం మినిట్స్‌ను కూడా కొద్ది సేపటి క్రితం అసోసియేషన్‌కు అధికారులు పంపించారు. ఈ మినిట్స్‌లో ఇచ్చిన హామీలు, చర్చల వివరాలు స్పష్టంగా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం సమ్మె విరమణతో ఎన్టీఆర్ వైద్య సేవ పథకం కింది అన్ని సేవలు పునఃప్రారంభం కానున్నాయి.

క్రైం కౌంటర్ విజయవాడ

# ఘనంగా మన ఊరు మనజెండా కార్యక్రమం





**ఏలూరు జిల్లా ముదినేపల్లి::::క్రైం కౌంటర్ న్యూస్ ప్రతినిధి:::** ఘనంగా మన ఊరు మనజెండా కార్యక్రమం గ్రాండ్ సక్సెస్ కేంద్ర బి.జే.పీ.పార్టీ ఆదేశానుసారం ప్రధాని మోడీ పిలుపు మేరకు మన ఊరు మన జెండా కార్యక్రమాన్ని కైకలూరు నియోజక వర్గ ఏం.ఎల్.ఏ.కామినేని శ్రీనివాస్ ఆదేశానుసారం ఏలూరు జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణ అధ్యక్షతన మండలం లోని పెయ్యేరు గ్రామంలోని వై.ఎస్.అర్.కాలనిలొని నేషనల్ హైవే రహదారి బస్టాండ్ ప్రక్కన బి.జే.పీ. పార్టీ జెండా స్థూపాన్ని నిర్మించి బి.జే.పీ.పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగానూ ముఖ్య అతిధులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు గారపాటి సీతారామాంజనేయులు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మట్టా ప్రసాద్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నేటి కృష్ణ ప్రసాద్,జిల్లా అధ్యక్షులు విక్రమ్ కిషోర్,జిల్లా ప్రధాన కార్యదర్శి నగరపాటి సత్యన్నారాయణలు పాల్గొని బి.జే.పీ.పార్టీ జండా పతాక ఆవిష్కర్ణ కార్యక్రమం నిర్వహించి, సభా ప్రాంగణంలో భారతీయ జనతా పార్టీ అవర్భవించి 47వ సంవత్సరం లోకి అడుగు పెట్టిందని,ప్రజలకు మేలుచేసే అనేక పధకాలు భారత దేశ పౌరులందరికి కుల,మతాలకు అతీతంగా అందిస్తోందని, మన ఊరు, మనజెండా కార్యక్రమం దేశంలోని అన్ని గ్రామాలలొనూ,ఏర్పాటు చేస్తారని, క్యూ.అర్.కోడ్ లను ప్రతి జెండా స్తూపానికి ఇస్తారని,బి.జే.పి.పార్టీ ద్వారా అన్ని గ్రామాలలొ కేంద్ర ప్రభుతం ద్వారా ఇచ్చిన నిధులు,పధకాలు ప్రతి ఒక్కరికి తెలిసేలా క్యూ.అర్.కోడ్.ద్వారా తెలుసుకొనటానికి, పధకాలులో అవక,తవకలు,జరగకుండా,దేశ ప్రజలందరికి తెలియ చేసేలా,వారి,వారి గ్రామంలో మన ఊరు మన జెండా ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ప్రపంచ దేశాలలో ఎక్కడా లేని విధంగా భారత దేశంలోని ప్రతి పౌరుడికి బి.జే.పీ.పార్టీ క్రమశిక్షణ,నిబద్ధతతొ కూడిన ప్రజాస్వామ్య బద్దంగా ప్రజాక్షేమం కోసం ఇప్పటి వరకూ ఏ ప్రభుత్వం చేయలేని, వివిధ రకముల సంక్షేమ పధకాలు అందిస్తున్నదని,దేశ ప్రజల ఆనందం కోసం పనిచేసే ఏకైక ప్రభుత్వం బి.జే.పీ.పార్టీ ప్రభుత్వం అన్నారు మండల అధ్యక్షురాలు సత్యవోలు నాగలక్షి, ఆద్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మొవ్వ ఫణింద్ర,బోయిడి సురేష్,కీర్తి రాంప్రసాద్,చిట్టూరి రవీంద్ర,రెడ్డి నాగలక్ష్మి,కొల్లిపర నాగరాజు,మణికంఠ,మేలిమి చిట్టిబాబు,పసుపులేటి నరసింహారావు,నీలం మల్లేశ్వరరావు,చిట్టూరి ప్రసాద్, నాంచారయ్య, నియోజకవర్గ బిజెపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

# అమరావతి రాజధానిగా అమోధించిందుకు మొక్కులు తీర్చుకొన్న డాక్టర్ మనోజ్



**ఏలూరు జిల్లా ముదినేపల్లి::::క్రైం కౌంటర్ న్యూస్ ప్రతినిధి::::** అమరావతి రాజధానిగా అమోధించిందుకు మొక్కులు తీర్చుకొన్న డాక్టర్ మనోజ్ కేంద్రప్రభుత్వం ద్వారా ఆంధ్రప్రదేశ్ కు అమరావతిని రాజధాని గా చట్టాభద్రత కల్పించిన బి.జే.పీ.తెలుగుదేశం,జెనసేన కూటమి ప్రభుత్వానికి అమరావతి నిర్మాణం కోసం,రాజధాని కోసం భూములనిచ్చిన రైతులు,మహిళలు పాదయాత్ర ద్వారా బెజవాడ కనక దుర్గమ్మ తల్లి దర్శనానికి వెళ్తున్న వారికి అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి తన తండ్రికి తెలియచేసి వారికి పాదా పూజ చేసి,దుస్సాలువాలతో సన్మానం చేయాలని చెప్పగా, డాక్టర్ మనోజ్ అమరావతి రైతులుతొ కలసి అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి తరపున తండ్రి డాక్టర్ మనోజ్ అమరావతి రైతులుకి,మహిళలకి కాళ్ళు కడిగి,పాదపూజ చేసి శాలువాలతొ సన్మానం చేసి,అనంతరం అమరావతి రైతులు,మహిళలతో కలసి బెజవాడ ఇంద్రకిలాద్రి కొండపై కొలువున్న కొంగు బంగారు తల్లి కనక దుర్గమ్మ తల్లికి డాక్టర్ మనోజ్ నెత్తిపై పాలపొంగళ్ల తో కొండపై నడచి మొక్కులు చెల్లించుకొన్నారు.అనంతరం డాక్టర్ మనోజ్ మాట్లాడుతూ అమరావతి రైతులు,మహిళలు స్వచ్ఛందంగా భూములని ఇచ్చారని,వారు రాజధాని అమరావతి కోసం నిద్రాహారాలు మాని ధర్నాలు చేశారని,దుర్గమ్మ దయతో తొందరగా అమరావతి నిర్మాణం పూర్తి అవ్వాలని,ప్రతిఒక్కరూ రాజధాని నిర్మాణం కోసం 116 రూపాయలు విరాళం అందించాలని కోరారు

# కులాలను మతాలను రెచ్చగొట్టే మతోన్మాదులపై చర్యలు తీసుకోవాలి..


## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి..

**ఎన్టీఆర్ జిల్లా,ఇబ్రహీంపట్నం, ఏప్రిల్07(క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్ సల్మాన్):** కొండపల్లి మున్సిపాలిటీ ప్రజా దర్బార్ లో వైయస్సార్సీపి యూత్ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొగిలి దయ శాసనసభ్యులు వసంత వెంకటకృష్ణ ప్రసాద్కు వినతి పత్రం అందజేశారు.అనంతరం కొండపల్లి బి కాలనీలో ఉన్నటువంటి,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు అనంతరం మొగిలి దయ మీడియాతో మాట్లాడుతూ మైలవరం నియోజకవర్గంలో ఎన్నడూ లేని రీతిలో.. కొండపల్లి అనగానే ప్రతి ఒక్కరికి చరిత్ర గుర్తొస్తుంది. అన్నారు ఎంతో చరిత్ర ఉన్న కొండపల్లి అంటే మహానుభావులు కృష్ణదేవరాయల దగ్గర నుంచి, రెడ్డి రాజుల దగ్గర నుండి, మహమ్మదీయుల దగ్గర నుండి ఎంతో మంది గొప్ప గొప్ప రాజులు పరిపాలించిన గ్రామంఈ కొండపల్లి. ఇలాంటి గ్రామంలో ఎప్పుడు మతాల గురించి, కులాల గురించి ఎక్కడ ఎవరు ఇప్పటిదాకా వ్యతిరేకంగా మాట్లాడింది లేదుఅన్నారు. ఇప్పటి వరకు మేమంతా అన్నదమ్ములుగా ఉండి కలిసి మెలిసి ఉండటం జరిగింది. ఏ పరి పాలనలో లేని విధంగా

ఈరోజు ప్రశాంతంగా ఉన్న వాతావరణంలో ఈ మధ్య ఒక వైరస్, లాగాఒక మత ఉన్మాది.. ఈరోజున పవిత్రమైనఈస్టర్ పండుగ రోజున, అది కూడా పవిత్రమైన ఈస్టర్ పండుగ రోజున మతాలను ఉద్దేశించి, కులాలను ఉద్దేశించి మాట్లాడటం చాలా దౌర్భాగ్యంగా మేము భావిస్తున్నాం. ఇలాంటి వ్యక్తిని తక్షణమే.. ఇతనిపై ఉన్నతాధికారులు తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నాం అన్నారు. ఉదాహరణగా మనం కరోనా చూసాం. కరోనాలో శానిటైజర్ ని యూస్ చేయమని చెప్పారు, ఎందుకు అంటే కరోనా వైరస్ మనకు రాకుండా. జాగ్రత్తలు పాటించాం కానీ ఈరోజు ఇలాంటి దుష్టశక్తులు ఎవరైతే ఉన్నారో వారిపై మనం కఠిన చర్యలు తీసుకోకపోతే, ఇది మిగతా వారికి కూడా వ్యాప్తి చెందే పరిస్థితులు ఉన్నాయి. కొన్ని రాష్ట్రాల్లో మతోన్మాదులు చాలారేగి పోయి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల పై దాడులు చేసి సైతానులలాగా ప్రవర్తించిన దృశ్యాలు కూడా మనం చూశాం అలాంటి పరిస్థితులు మన రాష్ట్రంలో రాకూడదు మన ప్రాంతంలో చూడకూడదని అందుకుగాను నేను స్పందిస్తున్నానని తెలియపరిచారు. అసలు?పబ్బత్తివారి చెరువు, 14 ఎకరాల పబ్బత్తివారి చెరువు ఉన్నది. ఆ చెరువు గురించి మాట్లాడేదానికంటే ముందుగా, శ్మశానవాటికల గురించే ఒక వ్యక్తి మాట్లాడటం ఆ శ్మశానవాటికల్లో మతాల వారిగా ఎక్కడ శ్మశానవాటికలని డివైడ్ చేసింది లేదు అన్నారు మనపూర్వీకుల దగ్గర నుండి కులాల వారిగా పేద దళిత సోదరులకు సపరేట్ గా శ్మశానవాటిక, మైనార్టీ సోదరులకు సపరేట్ గా శ్మశానవాటిక ఏర్పాటు చేయడం జరిగింది. మిగతా అగ్రవర్ణ వర్గాల వారికి ఏవైతే ఉన్నాయో, బి.సి అలాగే ఓ.సి, ఎస్టీలకు అన్ని వర్ణాల వారికి పబ్బత్తివారి చెరువుని శ్మశానవాటికగా ఎన్నిక చేయడం జరిగింది. దానికి ఆధారాలు కూడా మన దగ్గర ఉన్నాయిా ఈ మీడియా మిత్రులకు కూడా నేను చూపిస్తాను. ఇది మన కొండపల్లిలైబ్రరీ లో కూడా దొరుకుతుంది. రచన కొండవీటి చంద్రమౌళి పబ్లికేషన్స్ చామంటి పబ్లికేషన్స్ లో ఈ పేపర్ అనేది ఉన్నది. శ్మశాన భూములు, విధి మీరు ఒకసారి జూమ్ చేసి పెట్టండి అది. వివిధ వర్ణములు వేరు వేరు ప్రదేశములకు శ్మశానవాటిక ఏర్పడి ఉన్నది. గ్రామంలో ఉత్తరముగా ఉన్న పబ్బత్తివారి చెరువు ప్రాంతములో అన్ని వర్ణముల వారికి మరు భూమిగా వినియోగించుచున్నది. ఇది గాక హరిజన క్రైస్తవులకు, లింగబలిజులకు, విశ్వబ్రాహ్మణులకు, కాపు కులస్థులకు, అక్కులవారి కుటుంబానికి కూడా మహమ్మదీయులకు కూడా ప్రత్యేక శ్మశాన స్థలములు చిరకాలంగా ఏర్పడి ఉన్నాయని ఆ ఆధారములు కూడా ఉన్నది. కానీ ఇది తెలియక ఒక చదువుకొని ఒక వ్యక్తి మూర్ఖుడు ఇష్టానుసారంగా మతాల గురించి మాట్లాడటం జరుగుతుంది. ఒక వీడియో ఈస్టర్ పండుగ రోజున ఒక వీడియో తీసి ఇక్కడ హిందూ శ్మశానవాటికగా మేము బోర్డు పెట్టి ఉన్నాము. ఈ హిందూ శ్మశానవాటికలో ఇతర మతస్థుల యొక్క సమాధులు అక్రమ కట్టడాలు,గా మాట్లాడుతూసమాధులని కూడా అనలేదు అక్రమ కట్టడాలు అన్నాడు. మేము మా పూర్వీకుల యొక్క సమాధులను ఆయన వీడియో తీసి ఇది ఇప్పుడిది కాదు గత ఐదు సంవత్సరాల నుంచి ఎన్నోసార్లు ఎన్నోమార్లు మీడియాలో కూడా అతను వ్యతిరేకముగా మాట్లాడటం సమాధులను ఉద్దేశించి, కులాలను ఉద్దేశించి మతాలను ఉద్దేశించి మాట్లాడటం అలాగే ఆ వీడియోలో అతను రెచ్చగొట్టిన ధోరణి ఎలా



ఉన్నాదంటే, హిందువులారా కదిలి రండి, మీరు ఈరోజు గాని ప్రశ్నించకపోతే రేపటి రోజున సమాధులను మీ ఇంట్లో పెట్టుకోవాల్సిన పరిస్థితులు వస్తాయి ఎవరైనా చనిపోతే ఎవరింట్లో వారు పెట్టుకునే పరిస్థితి వస్తుంది అని చెప్పి మాట్లాడాడు. అంటే ఇది ఎంత దుర్మార్గంగా ఉంది అంటే హిందువులని సపరేట్ గా మెన్షన్ చేయాల్సిన అవసరం ఏముందని నేను ప్రశ్నిస్తున్నాను ఎవరైతే ఆ మతోన్మాది మాట్లాడిన మాటలని నేను ప్రశ్నించడం జరుగుతుంది. ఇప్పుడు ఒక వేళా నిజంగానే సమాధులు కట్టుకోవడం వలన ఇతరులకి అభ్యంతరకరంగా ఉంటే, అంటే ఇతరులు సమాధి చేసుకోవడానికి ఇబ్బందిగా ఉన్నట్లయితే, అయ్యా సమాధులు కట్టడం వలన ప్లేస్ ఉన్నట్లు లేదు కాబట్టి దీనికి వేరే పరిష్కారం ఏదైనా దారి చూపండి అందరు కలిసి రండి అని మతాలని కులాలని ఉద్దేశించి కాకుండా ఇలా మాట్లాడుంటే చాలా బాగుండేదని నేను భావిస్తున్నాను. కానీ అతను ఆ వీడియోలో కూడా వీడియోని కూడా మీకు చూపిస్తాను మీడియా మిత్రులకు ఆ వీడియోలో కూడా అతను మాట్లాడిన మాటలు ఏంటంటే ఇది హిందూ శ్మశానవాటిక అని మెన్షన్ చేశారు.కొండపల్లి గ్రామంలో ఉన్న శ్మశాన వాటిక ఎప్పుడూ 'హిందూ శ్మశాన వాటిక'గా నమోదు కాలేదని, అది బీసీ, ఎస్టీ మరియు ఓసీ వర్గాల అందరికీ కేటాయించబడినదని ఆయన పేర్కొన్నారు.జనసేన పార్టీపై విమర్శలు: ఒక జనసేన పార్టీ నాయకుడు స్వయంగా బోర్డు పెట్టి, దానిని హిందూ శ్మశాన వాటికగా ప్రకటించడాన్ని ఆయన ఖండించారు. ఇది ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని, ఆయన అన్నారు.ఐక్యత కోసం పిలుపు: కొండపల్లిలో అన్ని కులాలు, మతాల వారు కలిసిమెలసి ఉండాలని, ఇలాంటి విద్వేషపూరిత మాటలు వెనక్కి తీసుకోవాలని సందర్భంగాకోరారు.అధికారులకు ఫిర్యాదు: చేసిఈ విషయంపై ఎమ్మెల్యే, కమిషనర్ మరియు సి.ఐ కి వినతి పత్రం సమర్పించినట్లు తెలిపారుఅభివృద్ధిపై దృష్టి: 14 ఎకరాలు ఉన్న శ్మశాన వాటిక ఇప్పుడు ఎన్ని ఎకరాలు ఉందో ప్రశ్నించాలని, అనవసర వివాదాల కంటే దాని అభివృద్ధిపై దృష్టి పెట్టాలని,ఈరోజు ఎమ్మెల్యే కూడా మాకు సానుకూలంగా స్పందించి, ప్రజా దర్బార్‌లో తాను అన్న మాటలు తప్పు అని ఒప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్. అక్కాల గాంధీ, జంపాల సీతారామయ్య , ఛైర్మన్ మరియు వైస్-ఛైర్మన్ కూడా తాము అన్న మాటలు తప్పు అని ఒప్పుకోవడం మాకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తోంది. ఈ సమస్యను పరిష్కరిస్తామని వారు హామీ కూడా ఇచ్చారు. మన కొండపల్లి గ్రామంలో ఇలాంటివి మళ్లీ జరగకూడదని, ఇలాంటి దుర్మార్గులను, ఇలాంటి వైరస్‌ను తరిమివేయాలని నేను ప్రజలకు మరియు నా మీడియా మిత్రులకు తెలియజేస్తున్నాను అన్నారు ఈ కార్యక్రమంలో దళిత నాయకులు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# డీ.ఎన్.అర్.వ్యాఖ్యలను ఖండించిన ఎన్.డీ.ఏ. నాయకులు



**ఏలూరు జిల్లా ముదినేపల్లి::: క్రైం కౌంటర్ న్యూస్ ప్రతినిధి::::** డీ.ఎన్.అర్.వ్యాఖ్యలను ఖండించిన ఎన్.డీ.ఏ. నాయకులు సింగరాయపాలెంలో జరిగిన సభలో ప్రస్తుత ఏం.ఎల్.ఏ.కామినేని శ్రీనివాస్ పై,ఎన్.డీ.ఏ.కూటమి నాయకులపై లేని పోని నిందలని మోపి అసత్య ప్రచారం చేస్తూ, రాక్షస ఆనందాన్ని పొందుతూ,గత ప్రభుత్వం లో ఏం.ఎల్.ఏ.గా ఎవిధమైన అభివృద్ధి చేయకుండా, నీ ఇష్టం వచ్చినట్టుగా రాక్షస పాలన చేసి,నియోజక వర్గం అభివృద్ధి చేయకుండా, రహదారులు మరమత్తులు చేయించకుండా స్వలాభాపేక్షతో ఎన్నో అక్రమాలకు పాల్పడిన నీ వికృత చేష్టలకు ప్రజలు విసిగి,నిన్ను రాజకీయానికి దూరం చేసి,ప్రజలు కూటమి ప్రభుత్వానికి మద్దత్తునిచ్చి ఆఖండ మెజారిటీ తో కామినేని శ్రీనివాస్ ని గెలిపించారని, ఏం.ఎల్.ఏ.గా కామినేని చేస్తున్న నియోజక వర్గాల అభివృద్ధి చూసి ఓర్వలేక రోడ్డెక్కి ప్రజలను మభ్య పెట్టాలని నీవు ఆరోపణలు నిరాదారమైనవని,నీవు ఏం.ఎల్.ఏ.గా పనిచేసిన కాలంలో ఎంతో మంది పేద ప్రజల కడుపుకొట్టి వారి ఉసురు పోసుకున్నావని, రాజకీయంగా ఎన్.డీ.ఏ. కూటమి పై నీవు చేస్తున్న అసత్య ప్రచార బురద జల్లిన ప్రజలు నమ్మరని,నీవు ఏం.ఎల్.ఏ.గా ప్రజలకు న్యాయం చెయ్యాలిసిన అధికారులని భయ,బ్రాంతులకు గురిచేసి, నియంత రాక్షస పాలనకు ప్రజలు ఓటు ద్వారా బుద్ధి చెప్పినా కూడా ఓడిపోయామన్న చీకు,చింత లేకుండా నువ్వు చేస్తున్న నిరాధారమైన అసత్య ప్రచారం చేస్తే రాబోయే ఎన్నికలలో కూడ నీకు డిపాజిట్లు కూడా రాకుండా ప్రజలు తగిన బుద్ధి చెపుతారని, నీలా విచక్షణ కోల్పోయి,చిల్లర వ్యాఖ్యలు కూటమి నాయకులు,కార్యకర్తలు చేయరని ఇప్పటికైనా పెద్దరికంగా వ్యవహరించి ప్రజలకు సేవ చేసినా కూడా నిన్న ప్రజలు నమ్మరని రానున్న రోజులలో ఎన్.డీ.ఏ.కూటమి ప్రభుత్వం కి మద్దత్తుతో ప్రజలు నీకు డిపాజిట్లు కూడా రాకుండా తగిన బుద్ధి చెపుతారని మీడియా ద్వారా తెలియచేసారు ఈ కార్యక్రమం లో సింగరాయపాలెం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ బొంగు రవికుమార్,లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మన్ బూరుబొయిన బాలాజీ,సింగరాయపాలెం మాజీ సర్పంచ్ పంతగాని సురేష్, సింగరాయపాలెం టి.డి.పి. నాయకులు చేబొయిన శివప్రసాద్, పేరూరు టి.డి.పి. నాయకులు కారుమూరు మురళి, పేరూరు మాజీ సర్పంచ్ లక్ష్మణ, ఈశ్వర్ సత్యనారాయణ, మహేష్, చినపాలపర్రు గ్రామ టి.డి.పి. అధ్యక్షులు గాలి బాబు, చిట్టిబాబు, పెద్దపాలపర్రు గ్రామ మాజీ సర్పంచ్ గంటా రాకేష్ కుమార్, మాజీ ఉపసర్పంచ్ గన్నమనేని వెంకటేశ్వరరావు, గ్రామ నాయకులు గన్నమనేని శివ, పల్లపోతు శ్రీనివాసరావు, బొప్పన నాగ శ్రీనివాసరావు, చల్లగుళ్ళ రమణ, లింగం శ్రీనివాసరావు, కొర్రపాటి ప్రవీణ్ ,కోడూరు వాసు, వడాలి టి.డి.పి. నాయకులు వెలమల వెంకట నాగరాజు, టి.డి.పి. నాయకులు వీరమల్లు చంటి, దాకరం జనసేన నాయకులు వేములపల్లి రాజేష్, కాకరవాడ టి.డి.పి.నాయకులు అడుసుమిల్లి సురేష్, మండలంలోని ఎన్డీ.ఏ. కూటమి నాయకులు మరియు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# క్రై కౌంటర్ సినిమా

బుధవారం 08 ఏప్రిల్ 2026




# మరో ఇంట్రెస్టింగ్ సినిమా రానున్న అల్లరి నరేష్.

తమిళ సినీ ఇండస్ట్రీలో విజయవంతమైన ప్రముఖ కంటెంట్ స్టూడియో అప్లాజ్ ఎంటర్టైన్‌మెంట్ ఇప్పుడు టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది. అందులో భాగంగా టెంపుల్ టౌన్ పిక్చర్స్‌తో కలిసి చేయబోతున్న సినిమా 'కనక దుర్గ'ను శనివారం రోజున పూజా కార్యక్రమాలతో ప్రారంభించారు. వెర్సటైల్ స్టార్ అల్లరి నరేష్ హీరోగా నటిస్తోన్న ఈ సినిమాలో కాజల్ చౌదరి హీరోయిన్. ఈ సినిమాలో నటుడు సుబ్బరాజు కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ భక్తి ప్రధాన కథా చిత్రానికి బి.వి.ఎస్. రవి కథ అందిస్తుండగా..ప్రదీప్ మద్దాలి దర్శకత్వం వహిస్తున్నారు. సమీర్ నాయర్, దీపక్ సెహగల్, అజిత్ ఠాకూర్, బి.వి.ఎస్.రవి నిర్మాతలు.

భారతీయ దేవతల ఆధారంగా ఒక దివ్యమైన ప్రపంచాన్ని ఆవిష్కరిస్తూ ఈ సినిమా భక్తి, యాక్షన్, భావోద్వేగాలు, సంగీతం ఇలా అన్ని అంశాలతో ప్రేక్షకులకు ఓ అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌ను అందించనుంది. అప్లాజ్ ఎంటర్టైన్‌మెంట్ సమర్పణలో టెంపుల్ టౌన్ పిక్చర్స్ నిర్మాణంలో రూపొందుతోన్న ఈ సినిమా ఈ రెండు సంస్థలకు ఎంతో ప్రత్యేకమైనది.

ఘనంగా జరిగిన కార్యక్రమంలో సురేఖ కొణిదెలతో పాటుగా ప్రముఖ నిర్మాతలు అల్లు అరవింద్, శ్యామ్ ప్రసాద్ రెడ్డి, హరీష్ శంకర్, మిక్కిలినేని సుధాకర్, కోన వెంకట్, ప్రశాంత్ వర్మ, మధుర శ్రీధర్, స్వప్నాదత్, సుప్రియ, విద్యా కొప్పినీడు, పద్మ కస్తూరి రంగన్, అనురాధ గూడూరు, దివ్య విజయ్, హన్షిత రెడ్డి, జాన్వీ నారంగ్, స్రవంతి చొక్కారపు, వైఘా రెడ్డి, విరుప తదితరులు అతిథులుగా విచ్చేశారు. ముహూర్తపు సన్నివేశానికి నిర్మాత అల్లు అరవింద్ క్లాప్ కొట్టగా, సురేఖ కొణిదెల కెమెరా స్విచ్ ఆన్ చేశారు. స్వప్న దత్ గౌరవ దర్శకత్వం వహించారు. శ్యామ్ ప్రసాద్ రెడ్డి స్క్రిప్ట్‌ను అందించారు.

దర్శకుడు ప్రదీప్ మద్దాలి మాట్లాడుతూ "'కనక దుర్గ' సినిమా నాకు చాలా ప్రత్యేకం. దర్శకుడిగా మాత్రమే కాదు, ఆ అమ్మవారిపై నాకు ఉన్న భక్తి కూడా దీనికి కారణం. ఈ సినిమా నా హృదయానికి ఎంతో దగ్గరైంది. ఈ సినిమా అసలు కథ భక్తి గురించి మాత్రమే కాదు..జీవితంలో చిద్రమైన ఒక మనిషి, తనకంటే గొప్పదైన శక్తిని ఎదుర్కొన్నప్పుడు ఏమి జరుగుతుందో చెప్పే కథే ఇది. మా కథను నమ్మి 'అప్లాజ్ ఎంటర్టైన్‌మెంట్' లాంటి సంస్థ ముందుకు రావడం, అలాగే 'టెంపుల్ టౌన్ పిక్చర్స్' ఈ ప్రాజెక్ట్‌ను ఇంత నమ్మకంతో ముందుకు తీసుకెళ్లడం చాలా ఆనందంగా, ఉత్సాహంగా,భావోద్వేగం కూడా ఉండి, విజువల్‌గా కూడా భారీ స్థాయిలో ఉండే ఈ సినిమాతో మా ప్రయాణాన్ని ప్రారంభించడం మాకు చాలా గర్వంగా ఉంది" అన్నారు.



# వేసవిలో పెరుగు తింటే మంచిదా? మజ్జిగ తాగితే మంచిదా ?

ఎండలు మండిపోతున్న వేళ మన ఆహారపు అలవాట్లలో మార్పులు చేసుకోవడం చాలా అవసరం. వేసవిలో చల్లదనం కోసం అందరూ పెరుగు లేదా మజ్జిగను ఆశ్రయిస్తారు. అయితే ఈ రెండింటిలో ఏది ఆరోగ్యానికి ఎక్కువ మేలు చేస్తుందో తప్పక తెలుసుకోవాలి. పెరుగు , మజ్జిగ రెండూ పాల ఆధారిత ఉత్పత్తులే. ఒకే కూర్పును కలిగి ఉంటాయి. దాదాపు ఒకే రకమైన పోషకాలను కలిగి ఉంటాయి. అయినప్పటికీ, ఈ రెండింటిలో ఏది మంచిది అనే సందేహం చాలా మందికి కలుగుతుంది. కేవలం పెరుగుకు నీళ్ళు కలపడం ద్వారా దానిని మజ్జిగగా మార్చవచ్చు. కానీ అలా చేయడం వల్ల పెరుగు గుణాలు కూడా మారుతాయా? సమాధానం అవును. వేసవి కాలంలో శరీరాన్ని చల్లబరచడానికి పెరుగు , మజ్జిగ రెండూ మంచివే అయినప్పటికీ, వేసవి తాపాన్ని తట్టుకోవడానికి ఏది ఉత్తమమో ఇప్పుడు చూద్దాం..

పెరుగు జం మజ్జిగ: వేసవిలో ఏది మిన్న?

1. హైడ్రేషన్ : మజ్జిగలో దాదాపు 90 శాతం నీరు ఉంటుంది. ఎండల వల్ల శరీరంలోని నీటి శాతం తగ్గినప్పుడు మజ్జిగ తాగడం వల్ల తక్షణమే శక్తి వస్తుంది. పెరుగు చిక్కగా ఉండటం వల్ల అది శరీరానికి నీటిని అందించడంలో మజ్జిగ అంత ప్రభావవంతంగా ఉండదు.





2. జీర్ణక్రియ : పెరుగు జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. ఇది కొన్నిసార్లు వేసవిలో కడుపులో భారాన్ని కలిగిస్తుంది. మజ్జిగ తేలికగా జీర్ణం కావడమే కాకుండా, మనం తిన్న ఆహారం త్వరగా అరగడానికి సహాయపడుతుంది. మజ్జిగలో కొద్దిగా జీలకర్ర పొడి, అల్లం కలిపితే జీర్ణశక్తి రెట్టింపు అవుతుంది.

3. శరీర ఉష్ణోగ్రత: ఆయుర్వేదం ప్రకారం, పెరుగు స్వభావరీత్యా కొంత వేడిని కలిగిస్తుంది . కానీ దానిని చిలికి మజ్జిగలా మార్చినప్పుడు అది శీతలీకరణ ప్రభావాన్ని ఇస్తుంది. అందుకే వేసవిలో పెరుగు కంటే మజ్జిగ తాగడం వల్ల శరీరం చల్లబడుతుంది.

4. బరువు నియంత్రణ: పెరుగులో కొవ్వు శాతం ఎక్కువగా ఉంటుంది. బరువు తగ్గాలనుకునే వారు లేదా క్యాలరీలను తగ్గించుకోవాలనుకునే వారు మజ్జిగను ఎంచుకోవడం ఉత్తమం. ఇందులో ప్రోటీన్లు ఉన్నప్పటికీ క్యాలరీలు చాలా తక్కువ.

5. పోషక విలువలు: ఎముకల బలానికి, దంతాల ఆరోగ్యానికి అవసరమైన క్యాల్షియం పెరుగులో పుష్కలంగా ఉంటుంది. మీకు క్యాల్షియం లోపం ఉంటే పెరుగు మంచిది. కానీ ఎండల నుండి ఉపశమనం కావాలంటే మాత్రం మజ్జిగనే మేలు.

మొత్తానికి వేసవిలో మజ్జిగ సంపూర్ణ పానీయం. అయితే మీరు పెరుగు తినాలనుకుంటే మధ్యాహ్నం సమయంలో తీసుకోవడం మంచిది, రాత్రిపూట పెరుగు తినడం వల్ల శ్లేష్మం పెరిగే అవకాశం ఉంది. ప్రతిరోజూ కనీసం రెండు గ్లాసుల పలచని మజ్జిగ తాగడం వల్ల మీ ఆరోగ్యం పదిలంగా ఉంటుంది.

# ఆపిల్ తిన్న వెంటనే నీళ్లు తాగుతున్నారా..?

రోజుకో ఆపిల్ తింటే డాక్టర్ అవసరం ఉండదు అన్నది నానుడి. ఆపిల్ కేవలం ఒక పండు మాత్రమే కాదు.. అది ఒక అద్భుత ఔషధం. మన ఆరోగ్యాన్ని కాపాడటమే కాకుండా, విజ్ఞాన శాస్త్రంలో గురుత్వాకర్షణ శక్తిని కనిపెట్టడానికి కూడా ఇదే కారణమైంది. అయితే ఇంతటి గొప్ప చరిత్ర కలిగిన ఆపిల్ పండును తినే విషయంలో మనం చేసే ఒక చిన్న తప్పు తీవ్రమైన అనారోగ్యానికి దారితీస్తుందని మీకు తెలుసా? ఆ వివరాలేంటో ఇప్పుడు చూద్దాం..


ఆపిల్ తిన్న వెంటనే నీళ్లు తాగితే ఏమవుతుంది?

చాలా మంది ఆపిల్ తిన్న వెంటనే దాహంగా ఉందని నీళ్లు తాగుతుంటారు. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం ఇది అత్యంత ప్రమాదకరమైన అలవాటు. ఆపిల్ తిన్న వెంటనే నీళ్లు తాగడం వల్ల కడుపులోని జీర్ణరసాలు పలచబడతాయి. దీనివల్ల ఆహారం సరిగ్గా అరగకపోవడంతో పాటు కడుపు ఉబ్బరం, గ్యాస్, జీర్ణ రుగ్మతలు, గుండెల్లో మంట వంటి సమస్యలు తలెత్తుతాయి. ఆపిల్ తిన్న తర్వాత కనీసం 30 నుండి 60 నిమిషాల వరకు నీళ్లు తాగకపోవడమే ఉత్తమం. ఒకవేళ తప్పనిసరి అయితే కేవలం ఒక గుక్కెడు నీరు మాత్రమే తీసుకోవాలి.

క్రీస్తు పూర్వం నాటి ఆపిల్ చరిత్ర

ఆపిల్ పండు ఇప్పుడే పుట్టింది కాదు.. దీనికి వేల ఏళ్ల చరిత్ర ఉంది. వృక్షశాస్త్రవేత్తల ప్రకారం.. ఆపిల్ మొట్టమొదట మధ్య ఆసియాలోని కజకిస్తాన్‌లో క్రీ.పూ. 10,000 ప్రాంతంలో కనిపించింది. ప్రాచీన భారతీయ వైద్య గ్రంథం చరక సంహితలో కూడా ఆపిల్ ప్రస్తావన ఉంది. మన పూర్వీకులు దీనిని శరీరాన్ని చల్లబరిచే పండుగా గుర్తించారు. సర్ ఐజాక్ న్యూటన్ తలపై ఆపిల్ పడటంతోనే ఆయన గురుత్వాకర్షణ నియమాన్ని కనుగొన్నారన్న సంగతి మనందరికీ తెలిసిందే. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా దాదాపు 7,500 రకాల ఆపిల్స్ అందుబాటులో ఉన్నాయి.

ఆపిల్‌లో దాగున్న పోషకాల గని



ఒక సాధారణ పరిమాణంలో ఉండే ఆపిల్ మన శరీరానికి అవసరమైన ఎన్నో పోషకాలను అందిస్తుంది. ఇందులో 52 కేలరీలు, 13.8 గ్రాముల కార్బోహైడ్రేట్లు ఉంటాయి. 2.4 గ్రాములు ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. విటమిన్ సి, పొటాషియం, మాంగనీస్, రాగి పుష్కలంగా ఉంటాయి. ఇందులోని ట్రిప్టోఫాన్ నిద్రలేమి, ఒళ్లు నొప్పులను తగ్గించి మానసిక ప్రశాంతతను ఇస్తుంది.

ఆరోగ్య ప్రయోజనాలు

గుండె ఆరోగ్యం: ఇది రక్తంలోని చెడు కొలెస్ట్రాల్‌తో పోరాడి గుండె జబ్బుల ముప్పును తగ్గిస్తుంది.

జీర్ణశక్తి: మలబద్ధకం వంటి సమస్యలను దూరం చేస్తుంది.

బరువు తగ్గడం: ఇందులో నీటి శాతం ఎక్కువగా ఉండటం వల్ల బరువు తగ్గాలనుకునే వారికి ఇది బెస్ట్ ఆప్షన్.

# ప్రతి విషయానికి ప్లేయర్లు స్పందించాల్సిన అవసరం లేదు:

ఇంటర్నెట్ డెస్క్: ఐపీఎల్ 2026లో కోల్‌కతా నైట్ రైడర్స్ ఇంకా గెలుపు ఖాతా తెరవలేదు. వరుస ఓటములతో ఇబ్బందులను ఎదుర్కొంటున్న వేళ.. కెప్టెన్ రహానె చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. ఈ ఐపీఎల్ సీజన్‌లో తన స్ట్రైక్ రేట్‌పై విమర్శలు చేస్తున్న వారిపై రహానె మండిపడిన సంగతి తెలిసిందే. అతడు స్పందించిన విధానం చాలామందిని ఆశ్చర్యపరిచింది. తాజాగా అతడి తీరుపై టీమిండియా మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ అసహనం వ్యక్తం చేశాడు. విమర్శలకు సమాధానం ఇవ్వాల్సిన పని ఆటగాళ్లకు లేదంటూ హితవు పలికాడు.




కోల్‌కతా నైట్ రైడర్స్ ఇప్పటి వరకు మూడు మ్యాచ్‌లు ఆడగా రెండింట్లో ఓడిపోయింది. కాగా సోమవారం పంజాబ్ కింగ్స్‌తో పోరు వర్షం కారణంగా రద్దు కావడంతో ఇరు జట్లకు చెరో పాయింట్ లభించింది. ఈ వరుస ఓటముల కారణంగా రహానె ఫామ్‌పై విమర్శలు వచ్చాయి. 'ఏదో అజెండాతో నాకు వ్యతిరేకంగా ట్రోల్స్ చేస్తున్నారు' అంటూ రహానె విమర్శకులకు బదులిచ్చాడు. అలాగే ఆస్ట్రేలియా క్రికెటర్ కామెరూన్ గ్రీన్‌కు బౌలింగ్ ఇవ్వకపోవడంపై అడిగిన ప్రశ్నకు.. 'నన్ను కాదు క్రికెట్ ఆస్ట్రేలియాను ప్రశ్నించండి' అంటూ సమాధానమిచ్చాడు. ఈ వ్యాఖ్యలపై సెహ్వాగ్ స్పందించాడు.

ఆటగాళ్లు ఇవన్నీ మాట్లాడాల్సిన అవసరం లేదు. రహానె కెప్టెన్ కాబట్టి.. గ్రీన్ గురించి అడిగారు. అతడి దగ్గర సమాధానం లేకపోవడంతో క్రికెట్ ఆస్ట్రేలియాను అడగమని చెప్పాడు. ఆట విషయంలో విమర్శలు, ప్రశంసలు సహజం. అన్నింటికి తటస్థంగా ఉండాలి. ఇలాంటి వ్యాఖ్యలు చేయాల్సిన అవసరం లేదు. సచిన్ టెండూల్కర్, అమితాబ్ బచ్చన్ వంటి వారు తమపై వచ్చిన విమర్శలను హుందాగా ఎదుర్కొన్నారు. చాలా సందర్భాల్లో వారు మౌనంగా ఉండిపోయేవారు. ఇక సచిన్ ఈ విషయంలో గొప్ప ఉదాహరణగా నిలుస్తాడు. ఒకానొక సమయంలో ఫామ్ లేకుండా ఇబ్బంది పడ్డాడు. ఓ వార్తాపత్రిక 'ఎండూల్కర్' అని రాసింది. కానీ అతడు తన ఆటతోనే సమాధానం ఇచ్చాడు. కాబట్టి.. మౌనంగా ముందుకు వెళ్లడమే మంచిదని నా అభిప్రాయం. ఒక సెంచరీ బాదేస్తే అందని నోర్లు మూతపడతాయి. అన్నింటికి సమాధానం ఇవ్వాల్సిన అవసరం లేదు' అని సెహ్వాగ్ సూచించాడు.


Published & Owned by katikala Vara Prasad, Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.AP-522006.published at D.no465 Le out no2,Dodleru Road.Ysr Jagananna colony,Krosuru,Guntur AP-522410, Chief Editor Katikala Vara Prasad Reg No's: RNI APTEL/2015/62250, APTEL/25/A2478 & APTEL/25/A2844,APTEL/25/A2843, Ph:9849707349 .
email:kvp6858@gmail.com, website :www.crimecounter.In